


www.voodyam.com

Estd :1999

# వృదయం




ఆదివారం, అక్టోబర్ 26, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :231 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

# రాష్ట్రంలోనూ సర్...

● ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణపై సీఈఓ సమీక్ష




హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న ప్రత్యేక విస్తృత ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సన్నాహాలను ముఖ్య ఎన్నికల అధికారి సి. సుధర్శన్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లిలిఅన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈఓ సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక విస్తృత సవరణలో భాగంగా చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలు నిర్ణీత గడువులో పూర్తిచేయాలని, ముఖ్యంగా టేబుల్‌టాప్ వ్యాయామం వంటి పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గం, పోలింగ్ స్టేషన్ వారీగా పురోగతిని సమీక్షిస్తూ, ఖచ్చితమైన మరియు లోపరహిత ఓటర్ల జాబితా తయారీపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. తదుపరి సమీక్షా సమావేశం నవంబర్ 1, 2025న వీడియో కాన్ఫరెన్స్ రూపంలో నిర్వహించబడనుందని, అప్పటికి అన్ని పనులు పూర్తవ్వాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఉప ముఖ్య ఎన్నికల అధికారి హరి సింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇటీవల సుధర్శన్ రెడ్డి ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల జాతీయ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఆ సమావేశంలో ఎన్నికల జాబితా నిర్వహణలో సాంకేతికత వినియోగం, పారదర్శకత పెంపు, ఓటర్ల సేవల మెరుగుదల మరియు ఉత్తమ పద్ధతుల అమలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా, తప్పులేని, సమగ్ర ఓటర్ల జాబితాను సిద్ధం చేయడం ఎన్నికల శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

# కన్నుల పండుగలా
# కార్తీక దీపోత్సవం

- ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలి
- ఎండోమెంటు అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం
- రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఈవోలతో వీడియో కాన్ఫరెన్స్


12 లో

హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండగలా నిర్వహించాలని%ొ% రాష్ట్రంలోని ప్రతి దేవాలయం దీపాలతో అలకరించాలని ఎండోమెంటు ఉన్నతాధికారులను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ఆదేశించారు. ఈ సంవత్సరం కార్తీక దీపోత్సవం 22.10.2025 నుండి 19.11.2025 వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఎండోమెంటు ఉన్నతాధికారులు శైలజ రామయ్యర్, హరీష్, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంటు కమిషనర్లు, ఈవోలతో శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా అన్ని దేవాలయాల ఈవోలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... కార్తీక మాసం హిందూ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని గుర్తు చేశారు. ఈ కార్తీక మాసంలో దీపాలను వెలిగించడం చాలా శుభప్రదంగా ఉంటుందని అన్నారు. సామూహిక కార్తీక దీపోత్సవం అంటే అందరూ కలిసి దేవాలయ ప్రాంగణములో దీపాలను వెలిగించి భక్తి భావంతో పూజలు చేయాలని గుర్తు చేశారు. గతంలో నిర్వహించినట్లుగా ఈ సంవత్సరం కూడా సామూహిక కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించుటకు దేవాదాయ శాఖ చేసే ఏర్పాట్లను మంత్రికి అధికారులు వివరించారు. ప్రతిరోజు సామూహిక కార్తీక దీపోత్సవం సాయంత్రం 6.00 గంటల నుండి జరపాల్సి ఉంటుందని... ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు మట్టి ప్రమిదలు, వత్తులు, నూనెతో పాటుగా పసుపు కుంకుమ తాంబూలాలను మహిళా భక్తులకు అందచేస్తున్నట్లు వివరించారు. కార్తీక సోమవారం నాడు సామూహిక కార్తీక దీపోత్సవంలో పాల్గొనే భక్తులకు పైన పేర్కొన్న వస్తువులతో పాటు కుంకుమ, పసుపు, ఆకులు, వక్కలు, ఏదైనా పండు, కనుము ప్రధాన దేవాలయలలో భక్తులకు ఇస్తున్నట్టు తెలిపారు. సామూహిక కార్తీక దీపోత్సవంలో భక్తులు దీపాలు

# నవంబర్ 25న చలో ఢిల్లీ

-ఎన్. ఎం.ఓ. పి.ఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ

హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): యుపిఎస్ వద్దంటూ, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం ఆధ్వర్యంలో చలో ఢిల్లీ భారీ బహిరంగ సభ నవంబర్ 25 న జరపనున్నట్లు ఎన్. ఎం. ఓ పి ఎస్ సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ తెలిపారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, యు.పి.యెస్ అనేది ఒక విఫల పథకం అని,యూ.పి.యెస్ లో చేరడానికి తేదీని మూడు సార్లు పొడిగించిందని ,మూడు సార్లు సవరించిన కేవలం 3 నుండి 4% ఉద్యోగులు మాత్రం ఎంచుకున్నారన్నారు. ఈ భారీ నిరసన కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , రైల్వే, ఆర్డినన్స్ మొదలైన శాఖల ఉద్యోగులందరూ భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులను ఆందోళన కలిగిస్తున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ పరీక్ష పై రివ్యూ చేయాలని ఆర్.టీ.ఈ.చట్టాన్ని సవరించాలన్న రెండు డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

# కేటీఆర్ ప్రత్యేక భేటీ

♦ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై హైదరాబాద్ నాయకులతో కేటీఆర్ ప్రత్యేక భేటీ

♦ గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం




హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో శనివారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) ఉన్న అపూర్వమైన బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. “హైదరాబాద్ నగర ప్రజలు మన పార్టీ పట్ల అద్భుతమైన నమ్మకాన్ని చూపించి వందకు వందశాతం సీట్లను గత ఎన్నికల్లో మన పార్టీకే కట్టబెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి” అని ఆయన అన్నారు.

నగర నాయకులకు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. “మన ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్‌డీపీ ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్ల, 20వేల లీటర్ల ఉచిత తాగు నీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలి” అని ఆయన దిశానిర్దేశం చేశారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు దిగజారుతున్న కనీస ప్రజల అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి వాటి సమస్యలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి కేవలం రాజకీయాలకే పాల్పడుతుందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ మోసాలను, 22 నెలల పాలనలో జరిగిన ‘హైడ్రా విధ్వంసం’ను ఎక్కడికక్కడ వివరించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన తీరును పార్టీ శ్రేణులు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. “ఇప్పటికే రెండుసార్లు జీహెచ్ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది. మూడోసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయం” అని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మాత్రమే కాదని, హైదరాబాద్ నగరంలో రానున్న రోజుల్లో పార్టీ మారిన ఖైరతాబాద్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని, ఆ రెండు నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు తప్పవని కేటీఆర్ అన్నారు. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక విజయం ఖాయమని, అయితే మెజార్టీ కోసం మనం మరింత కష్టపడాలని కేటీఆర్ నాయకత్వానికి సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు ఓటు వేసేలా ప్రజలకు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.



# రాబోయే మూడు రోజులు వర్షాలు..!

హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. రాగల 24 గంటల్లో వాయుగుండం తీవ్ర వాయుగుండంగా మారనుంది. తీవ్ర వాయుగుండం ఎల్లుండి ఉదయానికి తుపానుగా మారే అవకాశం ఉంది. వాయవ్య దిశలో కదిలి ఈ నెల 28 నాటికి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉంది. ఈ నెల 28న కాకినాడ సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉంది. తీవ్ర తుపాను తీరం దాటే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈదురుగాలులతో కూడి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఎల్లుండి ఉత్తర, ఈశాన్య జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరించింది. దక్షిణ తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్లకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈజిల్లాల్లో 7 సెం.మీ. నుంచి 12 సెం.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్లో కూడా కొద్దిపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు.

# ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు




హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): : తెలంగాణలో ఇంటర్ పరీక్షల తేదీలు ఖరారు చేశారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇంటర్మీడియట్ సిలబస్ లోనూ మార్పులు చేశామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయని తెలియజేశారు. ఇంటర్నల్స్ కు 20 మార్కులు, ఎక్సటర్నల్ పరీక్షలుకు 80 మార్కులు అని వివరించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ బోర్డులో సైన్స్ సిలబస్ లోమ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ లో మార్పులు చేశామని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్, అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ లతో ఎసిఇ కోర్సు ఇంటర్ బోర్టు తీసుకొచ్చిందన్నారు.

# రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు ఈ-వేలం

- కుర్మల్ గుడ, బహదూర్ పల్లి, తొర్రూర్ లలో మొత్తం 167 ప్లాట్ల విక్రయం
- అక్టోబరు 28-30 వ తేదీ వరకు వేలం నిర్వహణ

హైదరాబాద్,అక్టోబర్ 25 (వృదయం (ప్రతినిధి): హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి వివాదాలు లేని నివాసయోగ్యమైన ఓపెన్ ప్లాట్లను ఇ-వేలం ద్వారా నిర్వహించడానికి తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మరోసారి నోటిఫికేషన్ ఇచ్చింది. తమ అభిరుచులకు అనుగుణంగా ఇంటిని నిర్మించేందుకు అనువుగా ఉన్న స్థలాలను (ప్లాట్లను) కొనుగోలు చేయడానికి ఇది మరో చక్కటి అవకాశం అని రాజీవ్ స్వగృహ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి. గౌతం తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని కుర్మల్ గుడ, తొర్రూర్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బహదూర్ పల్లి ప్రాంతాల్లోని మొత్తం 167 ప్లాట్లకు అక్టోబర్ 28 నుంచి 30 వ తేదీ వరకు 3 రోజుల పాటు ఈ-వేలం ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. తొర్రూర్ లో 200-500 చదరపు గజాల విస్తీర్ణంలోని 120 ప్లాట్లకు, కుర్మల్ గుడలో 200-300 చ. గజాల విస్తీర్ణంలోని 29 ప్లాట్లు, అలాగే బహదూర్ పల్లిలో 200 -1000 చ. గజాల విస్తీర్ణంలోని 18 ప్లాట్లను ఈ-వేలం ద్వారా విక్రయిస్తున్నామన్నారు. ప్రజలకు చక్కటి వసతులతో కూడిన నివాస భూములను అందుబాటులోకి తెచ్చే ప్రక్రియలో భాగంగా పూర్తి పారదర్శకమైన విధానంలో ఈ-వేలం ద్వారా వీటిని విక్రయిస్తున్నామని ఆయన వివరించారు. ఈ ప్రాంతాల్లోని ప్లాట్లకు గతంలో బహిరంగ వేలం నిర్వహించగా, ప్రస్తుతం ఈ-వేలం ద్వారా విక్రయించాలని నిర్ణయించారు. ఈ వేలం ద్వారా స్థలాలను కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా ఆన్ లైన్ లో %మీాంజ% పోర్టల్ లో రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. ఈ వేలం పాటల్లో పాల్గొంటున్న బిడ్డర్ల వివరాలు, బిడ్డింగ్ ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు ఎవరికీ తెలియవని, అందువల్ల కొనుగోలు దారులు స్వేచ్ఛగా వేలం ప్రక్రియలో పాల్గొని నచ్చిన ధరకు స్థలాలను కొనుగోలు చేయవచ్చు. ఈ ప్లాట్లన్నీ కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడిన, అభివృద్ధి చెందిన లే అవుట్లలో ఉన్నాయి. తొర్రూర్ లో సుమారు 100 ఓపెన్ ప్లాట్ల విక్రయానికి గతంలో నిర్వహించిన వేలం ప్రక్రియలో చదరపు గజం భూమి ధర గరిష్టంగా రూ 67.500 వేల వరకు పలికి ప్లాట్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. అయినప్పటికీ ప్రస్తుత నోటిఫికేషన్ లో చదరపు గజానికి కనీస ధర రూ.25 వేలు గాను, కుర్మల్ గుడలో సైతం గతంలో చ.గజానికి సుమారు రూ.29 వేల ధర పలికినప్పటికీ ప్రస్తుత కనీస ధర రూ.20 వేలుగా నిర్ధారించారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా కెమిస్ట్రీ వీక్ సంబరాలు



కరీంనగర్,అక్టోబర్25(వుదయం ప్రతినిధి) విద్యా రంగంలో రసాయన శాస్త్రానికి చాలా విశిష్టత ఉన్నదని, రసాయన శాస్త్రం ద్వారా అనేక విషయాలను తెలుసుకోగలుగుతామని తద్వారా దైనందిన జీవిత కార్యకలాపాలను సైతం చాలా సులభంగా కొనసాగించగలుగుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత ప్రిన్సిపాల్ రచయిత డాక్టర్ కెప్టెన్ బి.మధుసూదన్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాల హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రసాయన అణువులు అద్భుత రసాయన, భౌతిక ధర్మాలతో మన జీవనశైలిని సులభతరం చేస్తున్నాయని పేర్కొన్నారు. రసాయన శాస్త్రంలో అనేక పరమాణు అణువుల లోతుల్లో దాగిన రహస్యాలను అర్థం చేసుకోవాలని, ఆ విషయాలను చాలా సంగ్రహంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకున్నట్లయితే అనేక ఆవిష్కరణలకు బీజం వేయవచ్చని వారు తెలిపారు. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి రసాయన శాస్త్రంలో నూతన అధ్యాయాలకు శ్రీకారం చుట్టారని వారు చెప్పారు,వైద్యం, వ్యవసాయం, శక్తి కొత్త పదార్థాల తయారీకి రసాయనశాస్త్రం చాలా దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు, ప్రధానంగా రోజువారి కార్యకలాపాలలో ఉపయోగిస్తున్నటువంటి పలు వస్తువులను మరియు ఆరోగ్య సంరక్షణకై ఉపయోగిస్తున్నటువంటి పలు ఔషధాలను సైతం రసాయన శాస్త్రం ద్వారా అభివృద్ధి పరుస్తామని వారు తెలియపరచారు. కూడు, గూడు, గుడ్డ రసాయన పదార్థాలే అని, రసాయన శాస్త్రంలో పట్టు సాధింప చేయడానికి, పెంపొందించడానికి విచ్చేసినటువంటి ఆత్మీయ అతిథి డాక్టర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అనువుల మధ్య బంధాలను తెలిపేది రసాయన శాస్త్రమని, వివిధ ఆకృతులను సైతం రసాయన శాస్త్రంలో మనం తెలుసుకుంటామని చాలా ఉత్సాహపరిచేటువంటి విషయాలను రసాయన శాస్త్రం ఒకటి అని గుర్తు చేశారు. మన దేశంలోని ప్రముఖ రసాయన ప్రముఖ శాస్త్రవేత్తలైన హరి గోవింద్ గుయానా, సత్యేంద్రనాథ్ బోస్, రామకృష్ణన్, సి.వి.రామన్ తదితరులు రసాయన శాస్త్రంలో నిష్ణాతులుగా ఖ్యాతి గడించారని మరియు అనేక విషయాలను ఆవిష్కరింప చేశారని గుర్తు చేశారు. ఈ శాస్త్రంలోని ప్రధాన విషయాలైనా విశ్లేషణాత్మకంగా ప్రయోగాత్మకంగా తెలుసుకోవడం ద్వారా ఎన్నో కొత్త విషయాలను వస్తువులను కనుగొంటామని వారు చెప్పారు.ప్రతి విద్యార్థి రసాయన శాస్త్రంలో నైపుణ్యం సాధించే విధంగా పలు ప్రక్రియలను కొనసాగి పట్టు సాధించారని అభిప్రాయపడ్డారు ముఖాముఖిలో భాగంగా పలు బోధనా పద్ధతులను విద్యార్థులకు తెలియపరచి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు మరియు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పోచారంలో 60 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ అక్టోబర్ 25( వుదయం ప్రతినిధి): తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలోగల సాయి దర్శన్ కాలనీలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని మహదేవునిపురం కాలనీలో యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడీలు, పార్కులు వీధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు మధుసూదన్ రెడ్డి, అజయ్ రెడ్డి, ముత్తంగి పిఎసిఎస్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు బిక్షపతి, రామచందర్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, బండి శంకర్, అంతి రెడ్డి, జంగారెడ్డి, నారాయణరెడ్డి, నర్సింలు, శివా రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, కాలనీల అధ్యక్షులు శంకర్ గౌడ్, వెంకట్రావు, సోమశేఖర్, రాజేందర్ సింగ్, హరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్చెరు

- ఎంఎల్ఏ గూడెం మహిపాల్ రెడ్డి
- ఛట్ పూజ సందర్భంగా 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకు పంపిణీ



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ అక్టోబర్ 25 ( వుదయం ప్రతినిధి): భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా పటాన్చెరు నియోజకవర్గం నిలుస్తోందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ పురస్కరించుకొని శనివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని తన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని పటాన్చెరు, ఇస్నాపూర్, పాశమైలారం, బొల్లారం, రామచంద్రాపురం, అమీన్పూర్, గుమ్మడిదల, బొంత పల్లి, ఖాజీపల్లి, తదితర ప్రాంతాలలో నివసిస్తున్న 50 వేల మంది ఉత్తర భారతీయులకు 10 లారీల చెరుకును సొంత నిధులతో కొనుగోలు చేసి ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉపాధి కోసం పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ పరిశ్రమలలో పనిచేస్తూ స్థానికంగా నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరి సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో సైతం తగు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా పటాన్చెరువు సాకి చెరువు కట్ట పైన ఛట్ పూజ కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. త్వరలో సాకి చెరువు కట్ట పైన సూర్య దేవాలయం, ఫంక్షన్ హాల్ నిర్మించబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, చందోల్ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్ సింగ్, గూడెం మధుసూదన్ రెడ్డి, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రియాండ్ కు పంపించిన పోలీసులు

గద్వాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల సర్కిల్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు.వారి నుండి అయిదున్నర తులాల బంగారం, లక్షా ఇరవై వేల నగదు, రెండు బైకులు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నీ రియాండ్ కు తరలిస్తున్నట్లు వెల్లడించిన గద్వాల డిఎస్పీ మొగులయ్య, ఈ కార్యక్రమంలో గద్వాల సర్కిల్ ఇన్ స్పెక్టర్ టంగుటూరి శీను, మల్దకల్ ఎస్సై నందికర్ పాల్గొన్నారు .





# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నగరంలో 20 కి.మీ సైకిల్ ర్యాలీ సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ అక్టోబర్25(వుదయం ప్రతినిధి), పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.శనివారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది ఈ కార్యక్రమ అనంతరం సీపీ ర్యాలీలో పాల్గొన్న సభ్యులకు అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న సభ్యులందరికీ సీపీ చేతుల మీదుగా మెడల్స్ అందించారు. "అక్టోబర్ 31 వరకు వారోత్సవాలు" పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, మాధవి, కమిషనరేట్ చెందిన ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, కరీంనగర్ కమిషనరేట్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ పాసుల, డాక్టర్ అజయ్ ఖండాల, డాక్టర్ కిరణ్ లతో పాటు పాఠశాల విద్యార్థులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ధన్వాడలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



ధన్వాడ అక్టోబర్ 25( వుదయం ప్రతినిధి):ధన్వాడ మండల కేంద్రంలోని శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము నందు నారాయణపేట్ ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి వారి కొనుగోలు కేంద్రం ప్రారంభించింది ఆమె ఈ సమావేశంలో మాట్లాడుతూ ప్రతి రైతు సొసైటీ కి వచ్చి వడ్లు అమ్ముకోవాలని వాళ్లకు అమ్మిన వెంటనే వారి వారి అకౌంట్లో డబ్బులు పడతారని ఎవరు భయపడే అవసరం లేదని మరియు సన్నబియానికి బోనస్ కూడా ఇస్తామని ఆమె అన్నారు పంటవు కోసిన వెంటనే రైతులు సొసైటీకి తీసుకొచ్చి ఒడ్లు అమ్ముకోవాలని దళారులు లేకుండా నేరుగా సొసైటీ కొనుగోలు చేస్తుందని ఎవరైనా దళారులు కొనుగోలు చేస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి పేట మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి మాధవ రెడ్డి నరహరి సత్యనారాయణ వెంకట్ రాములు తో పాటు అధికారులు తహసిల్దార్ సింధుజ ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

-జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్



ఊర్కొండ న్యూస్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):ఊర్కొండ మండలంలోని మండలపశు వైద్య అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో శనివారం. ఊరుకొండ , ముచ్చర్లపల్లి గ్రామాల్లో ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ జ్ఞానశేఖర్ పరిశీలించారు. మండలంలోని పశువులకు టీకాలు వెయ్యాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 4 నెలలు పైబడిన ప్రతి పశువుకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , పశువైద్య సహాయకులు తదితరులు పాల్గొన్నారు. ఉరుకొండ : గ్రామాల్లో పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని . మండలంలోని ఊరుకొండ. ముచ్చర్ల పల్లి శనివారం గ్రామంలో శనివారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పశువులకు గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను వేశారు. అనంతరం ఊర్కొండ మండల గ్రామాల్లో పశువులకు గాలి కుంటివ్యాధి నివారణ టీకాలు వేశారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద ఉచితంగా పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. మండలంలోని గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 4 నెలలు దాటిన ప్రతి పాడి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని అన్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం, ౨ నీరసం రావడం,నోటి నుండి తీగలవలె చొంగ రావటం, నోరు మరియు కాలు గిట్టల మధ్య పుండ్లు, కొద్ది పాటి ఎండకు కూడా రోప్పడం, చూడి పశువులు ఈసుకుపోవటం వంటి వ్యాధి లక్షణాలు ఉంటాయని వ్యాధి వల్ల కలిగే నష్టాలు కూడా పాల ఉత్పత్తి, పని సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం -రైతుకు ఆర్థిక నష్టం ఉంటాయని అన్నారు. పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవిస్తాయన్నారు. వైద్యం నిర్లక్ష్యం చేస్తే పశువులు చనిపోవటం జరుగుతుందన్నారు. దూడల్లో మరణాలు నివారించి,ఆరోగ్యంగా ఎదగడానికి ఈ టీకాలు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్. మండల పరిషత్ అధికారి డాక్టర్ రాజేష్ సిబ్బంది. ఆ గ్రామాల సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# గృహప్రవేశానికి హాజరైన కౌన్సిలర్ లు తదితరులు



గద్వాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): శనివారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలో గద్వాల నియోజకవర్గ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గన్మెన్ ఇస్మాయిల్ నూతన గృహప్రవేశానికి హాజరై వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్ అయ్యప్ప జిన్నింగ్ మిల్ అధినేత డోకూరు నాగేష్ బాబు తాజా మాజీ కౌన్సిలర్ తెలుగు శ్రీను ముదిరాజ్ నాగేందర్ యాదవ్ నెమలి రమాంజనేయులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ధన్వాడ అక్టోబర్ 25 ( వుదయం ప్రతినిధి): ధన్వాడ మండల కేంద్రంలోని శనివారం కల్యాణ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం ఫర్నికా రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని ప్రజలకు పేదలకు అన్ని విధాలుగా ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కాళ్లు రెండు లక్షల రుణమాఫీ సన్న బియ్యం ఇవేగాక పేదలకు ఆరోగ్యశ్రీ కింద పది లక్షల రూపాయలు మరియు ఎన్నో అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం రేషన్ కార్డు కూడా ఇవ్వండి ప్రభుత్వం విమర్శించే హక్కు లేదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సింధుజ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేట మార్కెట్ చైర్మన్ శివారెడ్డి సింగల్ విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి తోపాటు అధిక సంఖ్యలో మహిళలు మరియుకార్యకర్తలు పాల్గొన్నారు.

# జగద్గురు శృంగేరి పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

- పటాన్చెరులో శివపార్వతుల కళ్యాణానికి విచ్చేయాలని వినతి



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు టౌన్ అక్టోబర్ 25 ( వుదయం ప్రతినిధి):విజయ యాత్రలో భాగంగా హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో గల శ్రీ శృంగేరి శంకర మఠానికి విచ్చేసిన జగద్గురు దక్షిణామ్నాయ శృంగేరి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ స్వామి వారిని శనివారం ఉదయం పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ఫల సమర్పణ చేసి పటాన్చెరు నియోజకవర్గ ప్రజలను ఆశీర్వదించాలని కోరారు. అతి త్వరలో పటాన్చెరులో నిర్వహించబోయే శ్రీ శివపార్వతుల కళ్యాణం, విశేష గురువందన సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని స్వామివారికి విన్నవించారు. ఇందుకు సమ్మతించిన జగద్గురు పీఠాధిపతులు తప్పకుండా విచ్చేస్తామని తెలియజేశారు. పటాన్చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో 200 రూపాయగా దేవాలయాలు నిర్మించినట్లు స్వామి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం శంకరమఠం తరపున ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక సన్మానం ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వామనభట్ల ప్రకాశ శర్మ, శృంగేరి పండితులు వ్యాసోజ్జల గోపీకృష్ణ శర్మ, సభాపతి చంద్రప్రకాశ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# బాలేశ్వర్ గురుద్వారాలో బ్రాహ్మణుల నిత్య పూజలు




ఒడిశాలోని బాలేశ్వర్ జిల్లా బిరాంచిపుర్ గ్రామంలో వందేళ్ల నాటి గురుద్వారా ఉంది. గ్రామమంతా హిందువులు నివసిస్తున్న చోట ఈ గురుద్వారా ఏర్పాటుకు గ్రామ భూస్వామి దీనబంధు సాహు ఎకరం నేలను విరాళంగా ఇవ్వడంతో 1919లో దీనిని నిర్మించారు. ఈ గ్రామస్థులు గురునానక్‌ను 'గడీ ఠాకుర్' అని పిలుస్తారు. ఇళ్లలో హిందూ దేవతలను పూజించే తాము ప్రతిరోజు ఉదయం, సాయంత్రం గురుద్వారాలో ప్రార్థనలు చేస్తామని కైలాశ్ పాణిగ్రాహి తెలిపారు. బెల్లం, నెయ్యితో నైవేద్యం పెట్టి.. తులసితో బ్రాహ్మణులు నిత్య పూజలు చేస్తారు. అంతేకాదు.. ఏ కార్యక్రమం మొదలుపెట్టాలన్నా గ్రామస్థులు ముందుగా ఇక్కడికి వచ్చి ప్రార్థిస్తారు. ఏటా నిర్వహించే గురునానక్ జయంతికి భారీసంఖ్యలో జనం వస్తారు. ఆ సందర్భంగా ప్రత్యేక 'లంగర్' (అన్నదానం) ఉంటుంది. పంజాబ్ వంటి ఇతర ప్రాంతాల నుంచి కూడా సిక్కులు బిరాంచిపుర్‌కు వస్తారు.

# అపూర్వ విజయం సాధిస్తాం



సమస్తీపుర్: బిహార్‌లో అధికార ఎన్డీఏ ఘన విజయం సాధించి గత అన్ని ఎన్నికల రికార్డులను బద్ధలు కొట్టబోతోందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ తరఫున ఎన్నికల ప్రచారాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. విపక్ష ఇండియా కూటమిలో కలహాలను ఎత్తిచూపుతూ, కాంగ్రెస్, ఆర్జేడీ నాయకత్వాలను తూర్పారబట్టారు. విపక్ష 'మహాగఠ్‌బంధన్'ను 'మహా కలహాల కూటమి'గా అభివర్ణించారు. ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఘన విజయాలు సాధిస్తోందని ప్రశంసించారు. సమస్తీపుర్, బెగుసరాయ్ జిల్లాల్లో నిర్వహించిన సభల్లో మోదీ ప్రసంగించారు. అంతకుముందు సమస్తీపుర్‌లో బిహార్ మాజీ సీఎం, దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌కు నివాళులు అర్పించారు. 'జన నాయక్'గా పేరొందిన కర్పూరీ ఠాకూర్‌కు గతేడాది ఆయన శత జయంతి వేళ కేంద్రం దేశ అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ప్రకటించి గౌరవించింది. సమస్తీపుర్ సభకు హాజరైన ప్రజలను వారివారి ఫోన్లలోని టార్చ్‌లైట్లను ఆన్ చేయాలని ప్రధాని మోదీ కోరారు. అందరూ టార్చ్‌లైట్లను వెలిగించి చూపించారు. అందరి చేతుల్లోకి ఆధునిక గాడ్జెట్లు వచ్చినందున, ఇక లాంతర్లు అవసరంలేదంటూ ఆర్జేడీ ఎన్నికల గుర్తుపై వ్యంగ్యాత్మక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఆర్జేడీ పాలనలో దోపిడీ, కిడ్నాప్, హత్యల వంటివి విపరీతంగా జరిగాయని విమర్శించారు. ఆ పార్టీ హయాంలోనే రాష్ట్రంలోని 18 జిల్లాల్లో మావోయిస్టులు బలపడ్డారని ఆరోపించారు. తాము కేంద్రంలో అధికారంలోకి వచ్చాక మావోయిస్టుల వెన్ను విరిచామని, త్వరలోనే మావోయిజం నుంచి దేశానికి విముక్తి లభిస్తుందని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎన్డీఏ అభ్యర్థుల తరఫున సివాన్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# పార్టీలకు వలస కార్మికుల గుబులు



ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవి. ప్రతి ఓటూ జయాపజయాల నిర్ధారణలో అత్యంత ముఖ్యమైనదే. అటువంటిది ఏకంగా 45 లక్షల ఓట్లు... ఎంత మంది అభ్యర్థుల తలరాతలు మార్చేస్తాయో కదా! ఇప్పుడు అదే భయం.. ఆందోళన.. బిహార్‌లోని రాజకీయ పక్షాలను వెంటాడుతోంది. దీపావళి, ఛఠ్‌పూజ పండగల కోసం విదేశాలతో పాటు దేశం నలుమూలల నుంచి స్వస్థలాలకు చేరుకున్న లక్షల మంది వలస కార్మికులను అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ వరకూ తిరిగి వెళ్లకుండా ఆపేదెలా అనే విషయమై అవి మల్లగుల్లాలు పడుతున్నాయి. ఎన్నికల బరిలోకి దిగిన అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి వలస కార్మికులను కలిసి పోలింగ్ వరకూ ఉండి ఓటు వేసి వెళ్లాలని అభ్యర్థిస్తున్నారు. వారి యత్నాలు ఎంతవరకు సఫలమవుతాయన్న దానిపైనే కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ఫలితాలు ఆధారపడి ఉంటాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను ఈ సారి రెండు విడతల్లో నవంబరు 6, 11 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఉపాధి కోసం దేశ విదేశాలకు వెళ్లిన బిహార్ వలస కార్మికులు దీపావళి, ఛఠ్ పండగల కోసం స్వస్థలాలకు విచ్చేశారు. దీపావళి ఈ నెల 20న ముగిసింది. ఛఠ్ పండగను శనివారం నుంచి 28 వరకు జరుపుకొంటారు. ఆ తర్వాత తొలివిడత పోలింగ్‌కు 9 రోజులు, రెండో విడత పోలింగ్‌కు 14 రోజుల వ్యవధి ఉంటుంది. విదేశాల నుంచి వచ్చే వలస కార్మికులైతే నెల రోజుల పాటు ఇళ్లలో ఉంటారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో పనిచేసే వలస కార్మికుల్లో అత్యధికులు ప్రైవేటు ఉద్యోగులే కనుక వారికి అన్ని రోజుల పాటు సెలవులు దొరకడం కష్టం. అందుకని పండగ ముగిసిన ఒకటి రెండు రోజుల్లోనే తిరుగు ప్రయాణానికి సిద్ధమవుతారు. 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 57 శాతం పోలింగ్ జరిగింది. ఈ సారి తొలివిడత పోలింగ్ రోజున బిహారీ వలస కార్మికులు అందుబాటులో లేకుంటే పోలింగ్ 5-7 శాతం వరకు తగ్గుతుందని భావిస్తున్నారు. దీపావళి, ఛఠ్ పండగల కోసం సెలవుపై స్వరాష్ట్రానికి వచ్చిన వలస కార్మికుల్లో 60 శాతం మంది తొలి విడత పోలింగ్ కన్నా ముందే వెళ్లిపోవచ్చని, రెండో విడత పోలింగ్ సమయానికి మరో 20 శాతం మంది వెళ్లిపోయే అవకాశం ఉందని అంటున్నారు. బిహార్ నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే వలస కార్మికులు దాదాపు 48 లక్షల మంది ఉంటారని కేంద్ర ప్రభుత్వ అంచనా. వీరిలో 45 లక్షల మంది మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో, మిగతా 3 లక్షల మంది విదేశాల్లో ఉపాధి పొందుతున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) గణాంకాలు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. ఓటు హక్కు కలిగిన బిహారీ వలస కార్మికుల సంఖ్య 21.30 లక్షలని ఈసీ చెబుతోంది. అయితే, ఎన్నికల సంఘం చెబుతున్న దాని కంటే పెద్ద సంఖ్యలోనే రాష్ట్రంలో వలస కార్మిక ఓటర్లు ఉంటారని రాజకీయ పక్షాలు భావిస్తున్నాయి.

# ట్రంప్ విజ్ఞప్తిని మన్నించిన భారత్: వైట్‌హౌస్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విజ్ఞప్తి మేరకు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించడం ప్రారంభించిందని వైట్‌హౌస్ పేర్కొంది. "చైనా తగ్గించుకుంటోందని అంతర్జాతీయ వార్తాకథనాలు చూశాను. అధ్యక్షుడు విజ్ఞప్తి మేరకు భారత్ కూడా అదే చేసిందని మాకు తెలుసు" అని వైట్‌హౌస్ ప్రెస్ కార్యదర్శి కరోలిన్ లివిట్ తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచనని తాజా చమురు ఆంక్షల గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. దీని గురించి ఆరు నెలల తర్వాత చూస్తామని, ఇది ఎలా పనిచేస్తుందో అప్పుడే తెలుస్తుందని వ్యాఖ్యానించారు. రష్యాలోని రెండు అతిపెద్ద చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దక్షిణ కొరియాలో జరగనున్న ఆసియా పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు.. ఏపీఈసీకి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ హాజరుకానున్నారు. ఈ విషయాన్ని ఆ దేశం శుక్రవారం ధ్రువీకరించింది. ఈ నెల 30న దక్షిణ కొరియాలో జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ కానున్నారని వైట్‌హౌస్ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో రెండు దేశాల మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలే ప్రధానంగా చర్చకు రానున్నాయి.

# పాక్‌కు ఎఫ్ఏటీఎఫ్ హెచ్చరికలు



ఉగ్రవాద కార్యకలాపాల ఆరోపణలపై పాకిస్థాన్‌కు ఆర్థిక చర్యల కార్యదళం (ఎఫ్ఏటీఎఫ్) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. గ్రేలిస్టు నుంచి బయట పడటం అనేది ఉగ్రవాద నిధులు, మనీలాండరింగ్ చర్యలకు బుల్లెట్ ప్రూఫ్ లాంటిది కాదని పేర్కొంది. జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ చీఫ్ మసూద్ అజార్ దగ్గరి బంధువులు మహిళలకు ఉగ్రవాదంపై ఆన్‌లైన్ కోర్సులు నిర్వహించనున్నట్లు ఇటీవల వార్తలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ ఆన్‌లైన్ కోర్సులకు నిధులు కూడా సమకూరుస్తున్నట్లు నిఘా నివేదికలు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఎఫ్ఏటీఎఫ్ హెచ్చరికలు రావడం గమనార్హం. ఉగ్రవాద నెట్‌వర్క్‌లను సులభతరం చేసేందుకు డిజిటల్ వాలెట్లు, డిజిటల్ ఫైనాన్స్ నెట్‌వర్కింగ్‌లను ఉపయోగించడంపై ఎఫ్ఏటీఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదానికి నిధులు సమకూర్చడంతో పాటు వాటి సౌకర్యాల కోసం డిజిటల్ వాలెట్లను ఉపయోగించడం గురించి తమ వద్ద ఇంటెల్ నివేదికలు ఉన్నాయని ఎఫ్ఏటీఎఫ్ అధ్యక్షురాలు ఎలిసా డి అండా మద్రాజో పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. మాదక ద్రవ్యాల పడవపై అమెరికా దాడి 2022 అక్టోబరులో పాక్ గ్రే లిస్టు నుంచి బయటపడింది. నాటి నుంచి పాక్ తమ ఫాలో అప్ ప్రక్రియలో ఉందని ఆమె అన్నారు. గ్రే లిస్టులో ఉండి.. దాని నుంచి బయట పడటం అనేది ఉగ్రవాద నిధులు, మనీలాండరింగ్ చర్యలకు బుల్లెట్ ప్రూఫ్ లాంటిది కాదన్నారు.

# కెనడాతో ట్రంప్ కటీఫ్



వాషింగ్టన్: ఓ టీవీ యాడ్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఫలితం.. కెనడాతో అగ్రరాజ్యం జరుపుతున్న వాణిజ్య చర్చలు నిలిచిపోయాయి. ఈ చర్చల రద్దు నిర్ణయాన్ని ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కెనడాపై నిప్పులు చెరిగారు. ఆ దేశం దారుణంగా, మోసపూరితంగా ప్రవర్తించిందంటూ మండిపడ్డారు. వివాదానికి కారణమైన యాడ్‌లో అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ సుంకాలపై గతంలో చేసిన ప్రసంగాన్ని తప్పుడు పద్ధతిలో కెనడా ప్రచారం చేస్తోందని ఆక్షేపించారు. సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు త్వరలో వెల్లడించనున్న తీర్పును ప్రభావితం చేయాలన్న దురుద్దేశంతోనే ఈ యాడ్‌ను ఆ దేశం ప్రచారంలోకి తీసుకొచ్చిందని ట్రంప్ ఆరోపించారు. కెనడాపై ట్రంప్ ఇటీవల 35 శాతం సుంకాలు విధించారు. వివాదానికి కారణమైన యాడ్‌ను కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ప్రభుత్వం రూపొందించింది. సుంకాలకు వ్యతిరేకంగా గతంలో రొనాల్డ్ రీగన్ చేసిన పాత ప్రసంగం ఆడియో క్లిప్పులను అందులో పొందు పరిచింది. అమెరికా టీవీ ఛానెల్స్‌లో గత వారం నుంచి ఈ వాణిజ్య ప్రకటన ప్రసారమవుతోంది. సుంకాల విధానాన్ని రీగన్ తప్పుబడుతూ ప్రసంగించిన ఆడియో క్లిప్పులు యాడ్‌లో ఉన్నాయి. దీర్ఘకాలంలో సుంకాలు, ఆంక్షలు అమెరికన్లకే చేటు చేస్తాయని అందులో రీగన్ పేర్కొన్నారు. యాడ్‌ను రొనాల్డ్ రీగన్ ఫౌండేషన్ ఖండించింది. వివాదం నేపథ్యంలో ఈ యాడ్‌ను ఒంటారియో ప్రావిన్స్ గవర్నర్ నిలిపివేయించారు.

## హార్వర్డ్ యూనివర్సిటీలో కాల్పుల కలకలం!




అమెరికాలో కాల్పుల ఘటన మరోసారి కలకలం సృష్టించింది. ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలోని క్యాంపస్‌లో గుర్తుతెలియని దుండగుడు కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఎవరికీ ఏం కాలేదని పోలీసులు తెలిపారు. షెర్మాన్ స్ట్రీట్‌లో, డానేహా పార్క్, హార్వర్డ్‌లోని రాడ్‌క్లిఫ్ క్వాడ్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. సైకిల్‌పై వచ్చిన ఓ దుండగుడు మరో వ్యక్తిని లక్ష్యంగా చేసుకొని ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. కాల్పుల సమయంలో విశ్వవిద్యాలయం హెచ్చరికలు జారీ చేసింది. ఎవరూ బయటకు రావొద్దని సూచించింది. అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దుండగుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మాదక ద్రవ్యాల పడవపై అమెరికా దాడి

వాషింగ్టన్: కరీబియన్ ప్రాంతంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో పాల్గొంటున్నట్టుగా అనుమానించిన ఒక పడవపై అమెరికా సేనలు జరిపిన దాడిలో ఆరుగురు మృతి చెందారు. ఆ పడవ 'ట్రెన్ డె అరగ్వా' అనే మాదక ద్రవ్యాల ముఠాకు చెందినదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ శుక్రవారం వెల్లడించారు. మాదక ద్రవ్యాల ముఠాలపై చర్యల్ని అమెరికా ప్రభుత్వం ఇటీవలి కాలంలో ముమ్మరం చేసింది. సెప్టెంబరు నెల నుంచి వారానికో దాడి నిర్వహిస్తున్న అమెరికా ప్రభుత్వం ఈ వారం మూడు సార్లు దాడులు చేసింది. తాజా దాడి అంతర్జాతీయ సముద్ర జలాల్లో చోటు చేసుకుందని, రాత్రి పూట నిర్వహించిన తొలిదాడి ఇదేనని పీట్ హెగ్సెత్ అన్నారు. 'మాదక ద్రవ్యాల ముఠాలు మా ఉత్తరార్ధగోళంలో కార్యకలాపాలు నిర్వహిస్తే వారిని అల్‌ఖైదాగా పరిగణిస్తామని హెగ్సెత్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. పగలు రాత్రి అన్న తేడా లేకుండా మేం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులపై నిఘా పెడతాం. వారిని వెంటాడి వెంబడించి తుదముట్టిస్తాం' అని హెగ్సెత్ హెచ్చరించారు. దక్షిణ అమెరికా జలాల్లోకి విమాన వాహకనౌకను కూడా పంపుతామని ఆయన ప్రకటించారు. దీంతో కరీబియన్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. అమెరికా వాయుసేనకు చెందిన రెండు బీ 1 బాంబర్ విమానాలు గురువారం టెక్సస్ నుంచి బయలుదేరి కరీబియన్ సముద్రం మీదుగా వెనెజువెలా సరిహద్దు వరకు వెళ్లాయి. ఇది ఒక శిక్షణ విన్యాసమని అమెరికన్ వర్గాలు తెలిపాయి. వెనెజువెలా తదితర దేశాల నుంచి సముద్ర మార్గంలో మాదక ద్రవ్యాలను తీసుకొచ్చే బోట్లపైనే కాకుండా, భూమార్గంలో వచ్చే మాదక ద్రవ్య వాహనాలపై కూడా దాడులకు ఆదేశించడానికి తనకు చట్టపరమైన అధికారాలు ఉన్నాయని ట్రంప్ బుధవారం ప్రకటించిన నేపథ్యంలో ఈ విమానాలు వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# త్రిశూల్ విన్యాసాలకు భారత్ సిద్ధం.. అప్రమత్తమైన పాక్



భారత త్రివిధ దళాలు ఉమ్మడిగా 'త్రిశూల్' విన్యాసాలు చేసేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ అప్రమత్తమైంది. తమ గగనతలంలో ఆంక్షలు విధిస్తూ విమానయాన సంస్థలకు నోటమ్ జారీ చేసింది. అక్టోబరు 30 నుంచి నవంబరు 10 వరకు పాక్ సరిహద్దులోని సర్‌క్రీక్ ప్రాంతంలో భారత త్రివిధ దళాలు పెద్దఎత్తున విన్యాసాలు చేపట్టేందుకు సిద్ధమయ్యాయి. ఈ క్రమంలో పాక్ తన కేంద్ర, దక్షిణ ప్రాంతంలో ఉన్న గగనతలంలోని వైమానిక మార్గాలను పరిమితం చేసింది. విశ్లేషకుడు డామియన్ సైమన్ దీనికి సంబంధించి ఒక ఉపగ్రహ చిత్రాన్ని పంచుకున్నారు. 28వేల అడుగుల ఎత్తు వరకు విన్యాసాలు చేసేందుకు గగనతలాన్ని రిజర్వ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత త్రివిధ దళాలు కలిసి ఉమ్మడిగా.. ఇంత పెద్ద కసరత్తు నిర్వ హించడం గమనార్హం. ఉమ్మడి కార్యాచరణ సామర్థ్యాలు, స్వావలంబనను ప్రదర్శించడమే లక్ష్యంగా దీన్ని ఏర్పాటు చేసినట్లు రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఇలాంటి విన్యాసాలు సాధారణ సన్నద్ధత చర్యలే అయినప్పటికీ.. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సరిహద్దును నిశితంగా గమనిస్తున్నామని చెప్పేందుకే పాక్ తాజాగా నోటమ్ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఇక, సర్‌క్రీక్ ప్రాంతంలో దాయాది దేశం ఏదైనా వక్రబుద్ధి చూపిస్తే.. దాని ఫలితం తీవ్రంగా ఉంటుందని ఇటీవల రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. సర్‌క్రీక్.. అనేది గుజరాత్ తీరం వెంబడి ఉన్న సున్నితమైన వ్యూహాత్మక ప్రాంతం. ఇది రెండు దేశాల మధ్య వివాదాస్పదమైన ప్రాంతం కూడా. ఈ ప్రాంతంలో పాక్ తన సైనిక మౌలిక సదుపాయాలను ముమ్మరం చేసిందనే నిఘా నివేదికలు వెలువడిన తర్వాత రాజ్‌నాథ్ నుంచి హెచ్చరికలు వచ్చాయి. పాక్ సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఈ ప్రాంతంలో భారత్ భారీ విన్యాసాలు చేయాలనుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# అప్పుడు బిన్ లాడెన్ ఆడ వేషంలో తప్పించుకున్నాడు..



వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఉగ్రవాదుల దాడి (2001 %ఝుఎ%) అమెరికా చరిత్రలో అత్యంత విషాదకర ఘటనగా మిగిలిపోయింది. ఆ మారణ హోమం తర్వాత కీలక సూత్రధారి ఒసామా బిన్ లాడెన్‌ను పట్టుకునేందుకు అగ్రదేశం తీవ్ర ప్రయత్నాలు చేసింది. అమెరికా దళాలు లాడెన్ ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టినప్పుడు ఆడ వేషంలో తప్పించుకున్నాడట. ఈ విషయాన్ని అమెరికా సీఐఏ మాజీ అధికారి జాన్ కిరియకౌ వెల్లడించారు. కిరియకౌ 15 ఏళ్ల పాటు సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలో విధులు నిర్వర్తించారు. యూఎస్ మిలిటరీలోకి అల్‌ఖైదా ఆపరేటివ్ ఒకరు చొరబడిన విషయం తమకు తెలియదని జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ వెల్లడించారు. "ఆ ఉగ్ర ఘటన జరిగిన నెల రోజుల తర్వాత మేం అఫ్గానిస్థాన్‌పై బాంబింగ్ చేశాం. భావోద్వేగంతో నిర్ణయాలు తీసుకోకూడదని నిర్ణయించుకున్నాం. ఉగ్రవాదులు నక్కిన ప్రాంతం గురించి పూర్తి అవగాహన పెంచుకొని వారిని చుట్టుముట్టేందుకు ఒక నెల సమయం తీసుకున్నాం. తర్వాత అఫ్గాన్‌లోని దక్షిణ, తూర్పు ప్రాంతంలోని అల్‌ఖైదా స్థావరాలపై దాడులు చేశాం. మేము బిన్‌లాడెన్ (%ాయిఖె ఎఱఅ ాఱవఅ%)ను చుట్టుముట్టామని భావించాం. అతడిని తోరాబోరా హిల్స్‌కే పరిమితం చేశామనుకున్నాం. పర్వతం దిగివచ్చి లొంగిపోవాలని చెప్పాం. అయితే పిల్లలు, చిన్నారులను అక్కడి నుంచి తరలించడానికి ట్రాన్స్‌లేటర్ సహాయంతో కొంత సమయం అడిగాడు. ఆ ట్రాన్స్‌లేటర్ అల్‌ఖైదాకు చెందిన వ్యక్తి. అప్పుడు అతడు సెంట్రల్ కమాండ్ కమాండర్‌కు ట్రాన్స్‌లేటర్‌గా ఉండేవాడు. అతడు అమెరికా మిలిటరీలోకి చొరబడిన విషయం మాకు తెలియలేదు. అందుకే లాడెన్ అభ్యర్థనను అంగీకరించమని ఆ ట్రాన్స్‌లేటర్.. జనరల్ ఫ్రాంక్స్‌ను ఒప్పించాడు. దాంతో లాడెన్‌కు సమయం దొరికింది. ఆ సమయంలో మహిళగా వేషం వేసుకొని.. పికప్ ట్రక్ వెనక నక్కి, పాక్‌లోకి పారిపోయాడు. దాంతో మా పోరాటాన్ని పాక్ వైపు మళ్లించాల్సి వచ్చింది" అని వెల్లడించారు. సెప్టెంబరు 11, 2001న 4 విమానాలను అల్‌ఖైదా ఉగ్రవాదులు హైజాక్ చేశారు. 19 మంది ఉగ్రవాదులు నాలుగు జట్లుగా విడిపోయి ట్విన్ టవర్స్'గా పిలుచుకునే ప్రపంచ వాణిజ్య సంస్థ భవంతులపై దాడులకు పాల్పడ్డారు. ఈ మారణహోమంలో మొత్తం 2,996 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 25 వేల మంది సాధారణ పౌరులు క్షతగాత్రులయ్యారు. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద ఉగ్ర చర్యగా పేర్కొనే ఈ దాడులు ప్రపంచాన్నే విస్మయానికి గురిచేశాయి. దేశ పాలన, రక్షణను తన చేతుల్లోకి తీసుకుంది. చివరకు పాక్‌లో అబోటాబాద్‌లో తలదాచుకున్న లాడెన్‌ను 2011, మే 2న అర్ధరాత్రి అమెరికా సేనలు హతమార్చాయి. 2001లో పార్లమెంట్‌పై జరిగిన దాడితో అణ్వాయుధాలు కలిగిన భారత్-పాక్ యుద్ధానికి దిగుతాయని సీఐఏ భావించిందని జాన్ గుర్తుచేసుకున్నారు. అయితే భారత్‌తో జరిగే ఎలాంటి సంప్రదాయ యుద్ధంలో అయినా పాక్ ఓడిపోతుందని పేర్కొన్నారు. "భారత్-పాక్ మధ్య యుద్ధం జరిగితే పాక్ ఓడిపోతుంది. అయితే ఇక్కడ నేను అణ్వాయుధాల గురించి మాట్లాడటం లేదు. భారతీయులను నిరంతరం రెచ్చగొట్టడం వల్ల ఎలాంటి లాభం లేదు" అని వ్యాఖ్యానించారు.

## సంపాదకీయం


### గృహ హింస నిరోధక చట్టం పై అవగాహన అవసరం

భారత దేశంలో స్త్రీల పైన హింస రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు చేసినా.. న్యాయ వ్యవస్థ బాధితులకు అండగా నిలబడుతున్నా.. హింసకు గురయ్యే వారి సంఖ్య మాత్రం ఏమాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. గృహహింస చట్టం చాలా వరకు బాధితులకు న్యాయం చేకూరుస్తుంది. ఇది ఒక సివిల్ చట్టం. నేరం చేసిన వాళ్ళను దండించడం కాకుండా బాధితులకు ఉపశమనం కల్పించే చట్టం. వేధింపులకు గురవుతున్న మహిళలకు రక్షణ కవచంగా ప్రభుత్వం మహిళలకు (43/2005 చట్టం) రక్షణ చట్టానికి 2005లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. గృహ హింస నుండి మహిళల రక్షణ చట్టం, 26 అక్టోబర్ 2006 నుండి అమల్లోకి వచ్చింది భార్యను వేధించే భర్తపైనే గృహహింస కేసు పెట్టడం కాదు, భర్తను వేధించే భార్యపై కూడా కేసు పెట్టవచ్చని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇచ్చింది.ఒక వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే లేదా గాయపరిచే ప్రమాదానికి గురి చేసే ఎలాంటి చర్య అయినా గృహ హింస కిందకే వస్తుంది. అవతలి వ్యక్తి శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక దాడుల్లో దేనికి గురి చేసినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఇలాంటి హింసకు గురవుతున్న వారు ముఖ్యంగా మహిళలకు చట్టం చాలా రక్షణ కల్పిస్తుంది. పురుషులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని చాలా మందికి తెలియనే తెలియదు.గృహ హింస కి గురైన మహిళ స్థానిక మహిళా కోర్టు, మహిళా పోలీస్ స్టేషన్ లేదా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద తనపై జరిగిన హింస గురించి వివరిస్తూ కేసు ఫైల్ చేయవచ్చు. నిందితులపై కేవలం క్రిమినల్ కేసులు మాత్రమే కాదు.. సివిల్ కేసు పెట్టే అవకాశం కూడా ఉంటుంది.గృహ హింస బాధితులు కేసు ఫైల్ చేయగానే ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎంక్వైరీ ప్రారంభిస్తారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి దగ్గర సమాచారం సేకరించి.. ఆ తర్వాత జరిగిన సంఘటనల గురించి సాక్షులను ప్రశ్నించి రిపోర్ట్ తయారు చేస్తారు. ఈ రిపోర్ట్ నే ఇన్సిడెంట్ రిపోర్ట్ అంటారు.

గృహ హింస బారిన పడిన మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం 2005లో గృహ హింస నిరోధక చట్టం తీసుకొచ్చింది. అంతేకాదు.. సెక్షన్ 498ఎ, 406,323,354 ల ప్రకారం గృహ హింస కేసులో నిందితులకు శిక్ష పడుతుంది. ఈ నిందితుల్లో ఆడవారు ఉంటే వారిపై కూడా ఈ చట్టం ద్వారా శిక్ష అమలు చేసే వీలుంటుంది.కేవలం వివాహం అయిన మహిళలకే కాకుండా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉండేవారికి కూడా గృహ హింస చట్టం రక్షణ కల్పిస్తోంది. పెళ్లయిన లేదా లివ్ ఇన్ రిలేషన్ షిప్ లో ఉన్న స్త్రీని ఇల్లు వదిలి వెళ్లిపోవాలని హింసించడం కూడా గృహ హింస కిందకే వస్తుంది. ఈ చట్టం కింద ఎల్ జీబీటీ లకు కూడా రక్షణ ఉంటుంది.


గృహ హింస జరిగిందని నిర్ధారించేందుకు దాన్ని ప్రత్యక్షంగా చూసిన వ్యక్తి వాంగ్మూలం, డాక్యుమెంటరీ ప్రూఫ్, ఆడియో, వీడియో ప్రూఫ్ వంటివి సాక్ష్యాలుగా పనికొస్తాయి.గృహ హింస చట్టం అనేది కేవలం వరకట్నం కోసమే కాకుండా ఎలాంటి సందర్భాల్లో అయినా.. ఎందుకోసమైన ఒక వ్యక్తి తన కుటుంబంలోని మరో వ్యక్తి ముఖ్యంగా స్త్రీలను హింసిస్తే వారికి వర్తించే చట్టం. మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎలా హింసించినా అది గృహ హింస కిందకే వస్తుంది. ఒక స్త్రీ వరకట్నం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ అది తీసుకురానప్పుడు హింసిస్తే దానికి 498ఎ కింద కేసు నమోదు చేస్తారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించడానికంటే ముందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో గృహహింస చట్టం కింద దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. అక్కడ ధరఖాస్తు చేసుకున్న కేసులు న్యాయస్థానం వరకు వెళ్లకుండా కౌన్సెలింగ్‌లోనే పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. మహిళలకు కొన్ని ప్రత్యేక హక్కులు ఉన్నాయి. 18 ఏళ్లు నిండని బాలికను ప్రేమ పేరుతో తీసుకుని వెళ్లి వివాహం చేసుకుంటే.. సెక్షన్ 366 ప్రకారం యువకునికి 10 ఏళ్ల జైలు శిక్ష విధించవచ్చు. ఏ స్త్రీ అయినా భర్త బతికి ఉండగా మరో వ్యక్తిని వివాహం చేసుకోవడానికి వీల్లేదు. అలా వివాహం చేసుకుంటే నేరం. ముస్లిం మహిళల విషయంలో ఈ నిబంధన చెల్లదు. వివాహమైన ఏ మతానికి చెందిన మహిళ అయినా భర్తతో కాక మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకోరాదు.మగవారిపై కూడా గృహ హింస జరగొచ్చు. అలాంటప్పుడు వారు వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ కాపీ తీసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం మెడికల్ డాక్యుమెంట్స్ వంటి ఆధారాలు కూడా సమర్పించాల్సి ఉంటుంది.

# జూబ్లీ ఉప ఎన్నిక గెలుపు కోసం ప్రధాన పార్టీల జంగ్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్ర రాజకీయ వాతావరణాన్ని మళ్లీ కదిలించింది. తెలంగాణ రాజధానిలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన నియోజకవర్గం ఇది. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఖాళీ అయిన ఈ స్థానానికి నవంబర్ 11న పోలింగ్ జరగనుంది. 2025లో తెలంగాణ రాజకీయ దిశను సూచించే లిట్మస్ టెస్ట్‌గా ఈ ఉప ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు పరిగణిస్తున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఈ తొలి ఉప ఎన్నిక కావడంతో దీని ఫలితం పట్ల దేశవ్యాప్తంగా కూడా ఆసక్తి నెలకొంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సామాజిక, ఆర్థిక, రాజకీయంగా మిశ్రమ స్వరూపం కలిగినది. ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి ఆధునిక ప్రాంతాలు, బొరాబండా, యూసుఫ్‌గూడ, ఎర్రగడ్డ వంటి పాత కాలనీలు కలిపి ఈ నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా నిలబెడు తున్నాయి. సుమారు నాలుగు లక్షల ఓటర్లు ఉన్న ఈ ప్రాంతంలో మధ్యతరగతి, మైనారిటీ వర్గాలు, యువత కీలక పాత్ర పోషిస్తున్నారు. ముస్లింలు, క్రైస్తవులు కలిపి దాదాపు 35 శాతం వోటర్లను కలిగి ఉండటం వల్ల, వీరి ఓటు ధోరణి ఫలితంపై నేరుగా ప్రభావం చూపనుంది.మాగంటి గోపీనాథ్ బీఆర్ఎస్ పక్షాన వరుసగా విజయం సాధించి ఈ నియోజకవర్గంలో గట్టి ఆధారం ఏర్పరచుకున్నారు. గత జూన్ లో ఆయన అనూహ్య మరణం నేపథ్యంలో... ఆయన భార్య మాగంటి సునీతను బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించింది. కుటుంబ అనుబంధం, మమకారం, సమాజాభిమానం అనే మూడు భావోద్వేగ రేఖలపై పార్టీ తన వ్యూహాన్ని మలచుకుంది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తదితర కీలక నేతలు ఈ ప్రచారాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మలుస్తున్నారు. మహిళా ఓటర్లలో సానుభూతి వాతావరణాన్ని పెంచడం, మైనారిటీలలో పూర్వ మద్దతును తిరిగి సంపాదించడం, నగరంలోని మౌలిక సదుపాయాల విస్తరణలో బీఆర్ఎస్ చేసిన పనులను గుర్తుచేయడం అనే మూడు అస్త్రాలతో ప్రచారం సాగిస్తోంది. అలాగే బాకీ కార్డుల పంపిణీ ద్వారా ప్రయోజనం ఆశిస్తున్నది. బీఆర్ఎస్ ప్రణాళిక ప్రకారం ఓటు శాతం పెరగడం కంటే తమ ఓటు బ్యాంకు కుదురుగా ఉండడం ముఖ్యమని పార్టీ ఆలోచిస్తోంది.కాంగ్రెస్ పక్షం అధికారంలో ఉన్న ప్రభుత్వం కాబట్టి, ఈ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రు, ఎమ్మెల్యేలు మొత్తం 13 మంది బృందంగా ప్రచార బాధ్యతలు చేపట్టారు. అభ్యర్థి నవీన్ యాదవ్ యువకుడు, ఓ స్థానిక నాయకుడిగా ప్రజల్లో పరిచయం కలిగిన వ్యక్తి. ప్రభుత్వ పథకాలు ం గృహజ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, గృహనిర్మాణం, మహిళల సంక్షేమ పథకాలు ం ప్రచారంలో ప్రధాన ఆయుధాలుగా మారాయి. కాంగ్రెస్ పార్టీ నగర యువతను ఆకర్షించేందుకు సోషల్ మీడియా వ్యూహాలకు కూడా ప్రాధాన్యం ఇస్తోంది. పార్టీ అంతర్గత సర్వేలు, మైనారిటీ వోటర్ల మద్దతు, కొత్త ఓటర్ల ఉత్సాహం ఆధారంగా ఈ ఉప ఎన్నికలో తాము ఆధిక్యంలో ఉన్నామని కాంగ్రెస్ నేతలు ప్రకటిస్తున్నారు. అయితే అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేక భావన, స్థానిక స్థాయిలో అభ్యర్థి పరిమిత పరిచయం అనే అంశాలు పార్టీకి సవాళ్లుగా నిలుస్తున్నాయి.భారతీయ జనతా పార్టీ ఈ పోటీలో మూడో పక్షంగా ఉన్నప్పటికీ, నగర ప్రాంతాల్లో తన ఆధారాన్ని విస్తరించాలన్న వ్యూహంతో బరిలోకి దిగింది. లంకల దీపక్ రెడ్డి పార్టీ అభ్యర్థి. కేంద్ర ప్రభుత్వ పథకాలు ం సబ్కా సాథ్, సబ్కా వికాస్, మోదీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు లభించిన రహదారి, రైల్వే, మెట్రో అభివృద్ధి ప్రాజెక్టులు ం బీజేపీ ప్రచారానికి ఆధారం. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నేతృత్వంలో, పార్టీ అధ్యక్షులు రాంచందర్ రావు సారథ్యంలో, బీజేపీ సీనియర్ నేతలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. కాంగ్రెస్%-%ఎంఐఎం మైత్రిని ఎత్తి చూపుతూ మైనారిటీల ధోరణిపై ప్రశ్నలు లేవనెత్తడం ద్వారా మధ్యతరగతి వోటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే బీజేపీకి ఈ ప్రాంతంలో శాశ్వత శక్తివంతమైన పార్టీగా ఎదగడం కోసం అవసరమైన మౌలిక వేదిక ఇంకా పూర్తిగా ఏర్పడలేదు. ఈ ఎన్నికలో మొత్తం 81 మంది నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలన అనంతరం 58 మంది పోటీదారులు మిగిలారు. వీరిలో 51 మంది స్వతంత్రులు ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో ఓటు విభజన, కులవర్గాల ఆధారంగా వ్యూహరచన, పార్టీ శ్రేణుల సమీకరణ ం ఇవన్నీ నిర్ణాయకమయ్యాయి. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ నకిలీ ఓటర్ల జాబితాలపై చేసిన ఆరోపణలను రాష్ట్ర ఎన్నికల అధికారి నిరాధారమని తేల్చారు. మరోవైపు, కాంగ్రెస్ కార్యకర్తలచే నకిలీ ఓటరు కార్డులు పంపిణీ చేశారనే ఫిర్యాదుపై పోలీసులు విచారణ ప్రారంభించడం ప్రచార వేడిని మరింత పెంచింది. మైనారిటీ ప్రాంతాలలో సమాధుల భూముల కేటాయింపుపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానం నెరవేర్చడం కూడా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నంగా పార్టీ వినియోగిస్తోంది.రాజకీయంగా ఈ ఎన్నిక మూడు ప్రధాన అంశాల చుట్టూ తిరుగుతోంది ం ప్రజలలో ప్రభుత్వంపై ఉన్న నమ్మకం, మాజీ పాలనపై ప్రజల అభిప్రాయం, భవిష్యత్ నగరాభివృద్ధి దిశ. బీఆర్ఎస్ భావోద్వేగ పిలుపు, కాంగ్రెస్ పరిపాలనా సంకల్పం, బీజేపీ వికసిత నగరం స్వప్నం ం ఈ మూడు మధ్య ప్రజల తీర్పు నిర్ణయాత్మకం కానుంది. నగరంలో యువత, మహిళా వోటర్లు, మైనారిటీల వోటు శాతం పెరిగితే ఫలితం మరోవైపు మలుపు తిరిగే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు.రాజకీయ పరిశీలకుల అభిప్రాయంలో ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ పరిధిలోనే కాకుండా, రాష్ట్ర రాజకీయం ఎటు దిశగా పయనిస్తుందో సూచించే సూచికగా నిలవనుంది. బీఆర్ఎస్ తిరిగి పుంజుకుంటుందా? కాంగ్రెస్ తన ప్రజాదరణను నిలబెట్టుకుంటుందా? బీజేపీ నగరంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తుందా? అనే ప్రశ్నలకు ఈ ఫలితం సమాధానం ఇవ్వనుంది.జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పుడు రెండు భావోద్వేగాల మధ్య నిలబడి ఉన్నారు ం ఒకవైపు మాగంటి కుటుంబ పట్ల ఉన్న అనుబంధం, మరోవైపు ప్రస్తుత ప్రభుత్వంపై విశ్వాసం. నవంబర్ 11న పోలింగ్ జరగగా, ఫలితాలు రాష్ట్ర రాజకీయ సమీకరణాలపై విస్తృత ప్రభావం చూపనున్నాయి.

ఈ ఉప ఎన్నిక కేవలం ఓ ఖాళీ భర్తీ కాదు, తెలంగాణలో మూడు ప్రధాన పార్టీల భవిష్యత్తు శక్తిసామర్థ్యాలను అంచనా వేయించే రాజకీయ యుద్ధరంగం. ప్రజాస్వామ్యంలో ఓటు శక్తి ఎప్పటిలానే ఈసారి కూడా రాజకీయ దిశను నిర్ణయించే కీలక శక్తిగా నిలవనుంది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# జాతీయ గుమ్మడికాయ దినోత్సవం ప్రకృతి ప్రసాదానికి కృతజ్ఞతగా, ఆరోగ్యానికి అంకితమైన ఉత్సవం



ప్రతి సంవత్సరం అక్టోబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే జాతీయ గుమ్మడికాయ దినోత్సవం ప్రకృతికి కృతజ్ఞత తెలియజేసే ఒక అర్థవంతమైన వేడుక. పంటల కాలాన్ని, రైతుల కృషిని, ప్రకృతి ప్రసాదాన్ని గుర్తించు కోవడమే కాకుండా, ఆరోగ్యపరమైన సత్ప్రయోజనాలను పునరుద్ఘాటించే ఉత్సవం ఇది. అమెరికా దేశంలో ప్రారంభమైన ఈ దినోత్సవం, నేడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. హాలోవీన్ పండుగకు ముందు రోజు జరుపుకునే ఈ దినం, శరదృతువులో పంటల పండుగ ఉత్సాహాన్ని ప్రతిబింబిస్తుంది.గుమ్మడికాయ లేదా పుంప్కిన్ అనే ఈ పండు కుకుర్బిటేసి ( కుటుంబానికి చెందినది. ఇది తొలుత అమెరికా ఖండంలో పండించబడినప్పటికీ, ప్రస్తుతం ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలలో సాగు జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గుమ్మడికాయల ఉత్పత్తి సంవత్సరానికి సుమారు 2.8 కోట్ల టన్నులుగా నమోదవుతోంది. చైనా, భారతదేశం, రష్యా, అమెరికా, మెక్సికో దేశాలు ప్రధాన ఉత్పత్తిదారులు. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం ఒక్కటే దేశంలో సుమారు 90 శాతం గుమ్మడికాయల ఉత్పత్తి చేస్తుంది.గుమ్మడికాయ రంగు, ఆకారం, పరిమాణంలో విభిన్నంగా లభిస్తుంది. నారింజ, పసుపు, పచ్చ, తెలుపు రంగుల్లో కనబడే ఈ పండు 90 శాతం నీటిని కలిగి ఉంటుంది. ఇందులో విటమిన్ , పొటాషియం, ఐరన్, ఫైబర్, బీటా కేరోటిన్ వంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. బీటా కేరోటిన్ శరీరంలో విటమిన్ గా మారి కంటి చూపును మెరుగు పరుస్తుంది. గుమ్మడికాయలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు హృదయ రోగాలను, మధుమేహాన్ని నివారించడంలో దోహద పడతాయి. తక్కువ క్యాలరీలు ఉండటంతో బరువు నియంత్రణకు కూడా ఇది మేలు చేస్తుంది. గుమ్మడికాయ గింజల్లో మగ్నీషియం, జింక్, ఐరన్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి మూత్రపిండాల ఆరోగ్యానికి, రక్త ప్రసరణకు తోడ్పడతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, రోజువారీ ఆహారంలో 100 గ్రాముల గుమ్మడికాయ చేర్చితే శరీరానికి అవసరమైన విటమిన్ %ూ% లో సుమారు 245 శాతం అవసరం నెరవేరుతుందని తేలింది.గుమ్మడికాయ పంట వ్యవసాయపరంగా అత్యంత లాభదాయకమైనదిగా పరిగణించ బడుతుంది. ఇది తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని ఇస్తుంది. ఒక్క హెక్టారుకు సగటుగా 20 నుండి 25 టన్నుల దిగుబడి వస్తుంది. భారతదేశంలో ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో విస్తృతంగా సాగు జరుగుతుంది. పంటకాలం శరదృతువు చివరి దశలో ఉండటంతో అక్టోబర్ చివర్లో దీన్ని కోతకు తెస్తారు. ఆ కాలంలో రైతులు తమ పంటను మార్కెట్లోకి తీసుకువచ్చి, సమాజంతో వంచుకుంటూ ఆనందిస్తారు.అమెరికా, కెనడా దేశాలలో గుమ్మడికాయ పంట కోత సీజన్‌లో పలు పండుగలు నిర్వహిస్తారు. అమెరికాలోని ఇల్లినాయిస్, ఒహియో రాష్ట్రాల్లో ప్రతి ఏడాది "%ూబఎజూ౯ఱఅ ఫీవర్‌ఱఝశ్రీ%" ఘనంగా జరుగుతుంది. 2016లో న్యూ హాంప్‌షైర్‌లో నిర్వహించిన ఫెస్టివల్‌లో ప్రపంచ రికార్డు సృష్టిస్తూ ఒకే వేదికపై 30,581 గుమ్మడికాయలు అలంకరించి ప్రదర్శించారు. అంతేగాక ప్రతి సంవత్సరం "%ూబఎజూ౯ఱఅ ఔవఱస్త్రష్ట్ర-ూటట%" అనే పోటీలు నిర్వహించి, అతిపెద్ద గుమ్మడికాయను ఎంచుతారు. 2023లో అమెరికా మినెసోటా రాష్ట్రానికి చెందిన రైతు ట్రావిస్ గ్యారిసన్ పెంచిన గుమ్మడికాయ 2,749 పౌండ్లు (1,247 కిలోలు) బరువుతో ప్రపంచ రికార్డు సృష్టించింది.సాంస్కృతికంగా గుమ్మడికాయకు ఉన్న ప్రాధాన్యం అద్భుతమైనది. అమెరికాలో అక్టోబర్ 31న జరుపుకునే హాలోవీన్ పండుగలో గుమ్మడికాయ "జాక్-ఓ-లాంటర్న్" రూపంలో ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. ప్రజలు గుమ్మడికాయను చెక్కి, అందులో దీపాలు వెలిగించి తమ ఇళ్ల ముందు ఉంచుతారు. ఇది చలికాలం ప్రారంభానికి సంకేతం, అలాగే చెడు శక్తులను నివారించడానికి సంకేతాత్మక సంప్రదాయం. ఈ ఆచారం ఐర్లాండ్‌లో ఉద్భవించి తరువాత అమెరికాలో ప్రసిద్ధి చెందింది.భారతీయ సంస్కృతిలో కూడా గుమ్మడికాయకు విశిష్టమైన స్థానం ఉంది. వేదపారంపర్యంలో దీన్ని "కూష్మాండ" అని పిలుస్తారు. ఇది దేవతార్చనలో, హోమాల్లో, యజ్ఞాల్లో బలిగా ఉపయోగిస్తారు. చెడు శక్తులను దూరం చేయడానికి 'బలి గుమ్మడికాయ'ను పగులగొట్టడం ఒక ఆచారం. దక్షిణ భారత రాష్ట్రాలలో గుమ్మడికాయ వంటలు, చట్నీలు, పాయసాలు సాధారణంగా ప్రతి ఇంటి వంటలో భాగమవుతాయి. ఆయుర్వేద గ్రంథాలలో కూష్మాండ రసాయనాన్ని శరీర వేడిని తగ్గించి మానసిక ప్రశాంతతను పెంచే ఔషధంగా పేర్కొన్నారు.గుమ్మడికాయ వంటలోనూ, వైద్యంలోనూ, పండుగల్లోనూ అంతర్భాగమైంది. పాయసం, హల్వా, పాయ్, కేక్, సూప్ వంటి అనేక వంటకాల్లో దీన్ని ఉపయోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా "%ూబఎజూ౯ఱఅ ూఱవ%" అనేది థాంక్స్ గివింగ్ పండుగకు ప్రసిద్ధ వంటకం. జపాన్, చైనా దేశాల్లో దీన్ని పులుసులు, వేపుళ్లు, సూప్‌లలో విస్తృతంగా వాడుతారు.జాతీయ గుమ్మడికాయ దినోత్సవం కేవలం పంట పండుగ మాత్రమే కాదుబీ అది మన జీవన శైలిలో ప్రకృతి పట్ల కృతజ్ఞత భావాన్ని పెంచే సందేశం. గుమ్మడికాయ పంట రైతులకు ఆర్థిక స్థిరత్వం, వినియోగదారులకు ఆరోగ్య రక్షణ, పర్యావరణానికి స్నేహపూర్వక భవిష్యత్తును అందిస్తుంది. ఈ రోజున మనం గుమ్మడికాయతో చేసిన వంటకాలను పంచుకోవడం, రైతుల కృషిని గౌరవించడం, ప్రకృతి వనరులను సంరక్షించడం ద్వారా ఈ ఉత్సవానికి నిజమైన అర్థం ఇవ్వగలం.గుమ్మడికాయ ప్రకృతి దయగా పుట్టిన పండుగ పండు. ఇది పంటల కాలాన్నీ, ఆరోగ్యాన్నీ, ఆనందాన్నీ కలిపే జీవన ప్రతీక. ప్రతి సంవత్సరం అక్టోబర్ 26 మనకు గుర్తు చేసే సందేశం ఒక్కటే ం ప్రకృతి ప్రసాదాన్ని గౌరవించు, రైతు కృషిని గుర్తించు, ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవరుచుకో.

## జమ్ము-కశ్మీర్ విలీన దినోత్సవం

అక్టోబర్ 26, 1947న నాటి జమ్ము-కశ్మీర్ రాచరిక రాజ్య పాలకుడైన మహారాజ హరి సింగ్ భారత ప్రభుత్వంతో "ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఆక్సెషన్ (విలీన సాధన/ప్రవేశ పత్రం)"పై సంతకం చేయడంతో జమ్ము-కశ్మీర్ ప్రాంతం చట్టబద్ధంగా భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడం జరిగింది. 2020 నుంచి ప్రతి ఏట 26 అక్టోబర్‌న ప్రభుత్వం అధికారిక సెలవు దినం ప్రకటించింది. 77వ జె అండ్ కె విలీన దినోత్సవాన్నిల పర్వదినంగా భావిస్తూ ర్యాలీలు, బాణాసంచా పేల్చడం, జాతీయ గీతాలాపన చేయడం లాంటి వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. కాశ్మీరీ వేర్పాటువాదులు, పాకిస్థానీ సానుభూతి పరులు ఈ రోజన విలీన దినానికి బదులుగా "బ్లాక్ డే" పాటించడం కూడా అక్కడక్కడ కొనసాగుతోంది. దేశ స్వాతంత్ర్య సంబురాలు – దేశ విభజన గాయాలు: భారత్‌కు స్వాతంత్ర్యం ఇస్తూనే వలస పాలకులు అఖండ భారత్‌ను మతపరమైన ప్రాకిపదికగా రెండు దేశాలుగా విభజించడం, ముస్లిమ్‌లు పాకిస్థాన్ వైపు, హిందువులు భారత్ వైపు వలసలు వెళ్లడం, అల్లర్లు/హత్యలు/దోపిడీలు లాంటి హృదయవిదారక ఘటనలు మిగిలేచిన విభజన గాయాలు నేటికీ ఇంకా మాసిపోలేదు. నాటి పరిస్థితుల్లో భారతదేశవ్యాప్తంగా 570కి పైగా ప్రిన్స్‌లీ స్టేట్స్ లేదా రాచరిక రాజ్యాలు ఉండగా వాటిని భారత్ లేదా పాకిస్థాన్‌లో విలీనం కావాలని సూచించారు. 15 ఆగష్టు 1947న 560కి పైగా రాచరిక పాలన ప్రాంతాలు భారత్‌లో విలీనం కావడానికి అంగీకరించగా జమ్ము-కశ్మీర్, హైదరాబాదు, జూనఘడ్ ప్రాంత రాజ్యాలు మాత్రం విలీనాన్ని వ్యతిరేకించాయి. నాటి జమ్ము-కశ్మీర్ రాజు మహరాజ హరి సింగ్ భారత్‌లో విలీనానికి ఇష్టపడక, పాకిస్థాన్‌తో సాధారణ సంబంధాలను కొనసాగిస్తూ స్వతంత్ర రాచరిక రాజ్యంగా ఉంటామని తెలిపారు.పాకిస్థానీ విఫల దాడులు – భారత్ ధీటైన సమాధానాలు: అక్టోబర్ 1947లో పాకిస్థానీ గిరిజన పాస్తూన్ వర్గ దళంతో పాటు పాక్ సైన్యం కూడా కాశ్మీర్‌ను ఆక్రమించుకోవాలనే నెపంతో పాకిస్థాన్ ఏకపక్షంగా దూకుడు పెంచి "ఆపరేషన్ గుల్మార్గ్" దండయాత్ర ప్రయత్నాలు ప్రారంభించి మహారాజను లొంగదీసుకోవాలని శ్రీనగర్ వైపు దళంగా కదిలారు. ఈ దుర్మార్గపు దండయాత్రలో ఉత్తర కశ్మీర్ బారముల్లా ప్రాంతంలో 11,000లకు పైగా సాధారణ ప్రజలు హత్యలు చేయబడ్డారు. శాంతి భద్రతలు చేయి దాటడంతో మహారాజ హరి సింగ్ భయంతో తమను కావాడాలని భారత్‌ను కోరడం, భారత్‌లో విలీనం అయితేనే కాపాడుతామని భారత ప్రభుత్వం తెలుపడం, 26 అక్టోబర్ 1947న "ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ లేదా విలీన/ప్రవేశ సాధన పత్రం" పత్రంపై సంతకం చేయడంతో పాకిస్థానీ దండయాత్ర దళాన్ని భారత సైన్యం నిలువరించి జమ్ము-కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేసుకుంది. ఇనుస్ట్రుమెంట్ ఆఫ్ ఏక్సెషన్ తమకు సమ్మతం కాదని, కశ్మీర్ మా భూభాగమని నాటి నుంచి నేటి వరకు పాకిస్థాన్ పోరాటాలు, యుద్ధాలు, ఉగ్రవాద దాడులు, అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావనలు చేస్తూనే ఉన్నది. ఈ విషయం 1948లో ఐరాస వేదికకు చేరగా, 01 జనవరి 1949న కాల్పుల విరమణతో పాటు వాస్తవాదీన రేఖ (ఎల్ ఓ సి) విషయంలో అంగీకారం కుదరడం, గిల్జిట్/బలూచిస్థాన్ ప్రాంతాలు పాకిస్థాన్ వైపు, ఇతర ప్రాంతాలు భారత్ వైపు విభజించబడ్డాయి. ఆర్టికల్ 370 రద్దుతో ప్రశాంత కాశ్మీరం: నాటి నుంచి నేటి వరకు 1965, 1989, 19999 (కార్గిల్ వార్) లాంటి పలు సందర్భాల్లో పాకిస్థాన్ దూకుడుగా భారత్‌పై ఒత్తిడి లేదా పోరాటాలు చేయడం, ఉగ్రమూకల్ని ఉసిగొల్పడం, వేర్పాటువాదులకు వంత పలకడం, భారతాన్ని అస్థిరపరిచే విఫల కుతంత్రాలు చేయడం, ఓటమి చవిచూడడం కొనసాగుతూనే ఉన్నది. ఆగష్టు 05 ఆగష్టు 2019న జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికే సంబంధించిన ప్రత్యేకమైన 370, 35ఏ ఆర్టికిల్స్ రద్దు కావడంతో పాటు జె అండ్ కె కేంద్రపాలిత ప్రాంతంగా లేదా యూనియన్ టెరిటరీగా రూపాంతరం చెందడం మనకు తెలుసు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఆకలితో అలమటిస్తూ ఒంటరి జీవితంలో ఓ వృద్ధుడి గాధ - సమాజ మనసును కదిలిస్తోంది



ఎద్దపల్లి జిల్లా: అక్టోబర్ 25,(వుదయం) ప్రతినిధి: కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట గ్రామానికి చెందిన మూల రాజయ్య జీవగాధ విని ఎవరి హృదయం అయినా తడవక మానదు. సింగరేణి గోదారిఖని లో జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తిని తన ముగ్గురు కుమారులు మూల రవి, స్వర్గీయ మూల సదయ్య, కు భార్య రజిత ఇద్దరు పిల్లలు ఉన్నారు,మూల కృష్ణ లకు, తల్లిదండ్రులు కని పెంచి పెళ్లిళ్లు చేసి ఆస్తులు పంచిపెట్టాడు. ఒక్కొక్కరికి 15 తులాల బంగారం, ఐదు లక్షల రూపాయలు ఇచ్చి పెళ్లిళ్లు చేసి స్థిరపరిచాడు. కానీ వృద్ధాప్యంలో ఆ ప్రేమకు ప్రతిగా రాజయ్య ఒంటరితనం తో, ఆకలితో అలమటిస్తున్నాడు.భార్య మరణించి ఐదు సంవత్సరాలు గడిచినవి, రాజయ్య కాల్వ శ్రీరాంపూర్ అద్దె ఇంట్లో ఒక్కడే ఉంటూ నానా కష్టాలు పడుతున్నాడు. ఒకప్పుడు కుటుంభ బారం పైన వేసుకుని పోషించిన తండ్రికి, ఇప్పుడు తనకే ఆహారం కోసం అంగలారుస్తున్న స్థితి కలుగుతోంది. తండ్రి సంపాదించి పంచిన ఆస్తిని కుమారులు ఆనందంగా వాడుకుంటున్నా, తండ్రి పట్ల ఒక్క చూపు సానుభూతి చూపడం లేదు.ఇలాంటి పరిస్థితిలో చిన్న కుమారుడు మూల కృష్ణ మాత్రమే తండ్రిని అండగా నిలిచి. అన్నదమ్ముల మధ్య తగాదాలు, కేసులు, పోలీస్ స్టేషన్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కన్నతండ్రి కోసం పోరాడుతున్నాడు.బాబాయ్ కొడుకు చేసిన దాడి ఘటన కూడా ఎదుర్కొన్నాడు. అయినా తండ్రిని వదలలేదు.మూల కృష్ణకు శ్రీరాముడి పై ప్రగాఢమైన భక్తి ఉంది. రాముడు తండ్రి మాటకు విలువ ఇచ్చి వనవాసం వెళ్లినట్లే, తండ్రిని గౌరవించడం మనిషిగా ఉన్నతమైన లక్షణమని ఆయన నమ్మకం. "డబ్బుతో అధికారులను, రాజకీయ నాయకులను, రక్షక భటులను, న్యాయవ్యవస్థను ప్రభావితం చేయొచ్చు ం కానీ తల్లిదండ్రుల ప్రేమను మాత్రం ఎవ్వరూ వెలకట్టలేరు, తిరిగి పొందలేరు. వారు ఉన్నప్పుడే వారిని గౌరవించాలి, వారిలోని దైవాన్ని వెతకాలి" అని కృష్ణ తండ్రి పట్ల నా కర్తవ్యాన్ని నెరవేరుస్తూ ధర్మం వైపు నిలబడతా ఆ ధర్మమే నన్ను కాపాడుతుంది నన్ను గెలిపిస్తుంది అది నాకు శ్రీ రామరక్షా అని భావిస్తున్నాడు మూల కృష్ణ తండ్రికి వృద్ధాప్యంలో అండగా నిలిచిన మూల కృష్ణ కు జీవితం మానవత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. రాజయ్య గాధ విని సమాజ హృదయం కంటి తడి పడుతోంది ం తల్లిదండ్రుల పట్ల బాధ్యతను గుర్తు చేస్తుంది.

## పాగుంట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నహోబిజెపి జిల్లా యువ నాయకురాలు



గద్వాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కె.టీ.దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాగుంట స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి జిల్లా యువ నాయకురాలు డి కె. స్నిగ్ధ రెడ్డి దర్శించుకున్ని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావ్,జిల్లా కోశాధికారి మీర్జా పురం రామచంద్ర రెడ్డి బిజెవైయం జిల్లా అధ్యక్షులు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దాస్,మండల అధ్యక్షులు శ్రీపాద రెడ్డి, శ్రీనివాసులు, బిజెపి నాయకులు పాండు, గాంజసాయి, ఢిల్లీవాలా కృష్ణ,ఎర్ర భీమ్ రెడ్డి, మైలగడ్డ రాములు,సూర్యకాంత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,కృష్ణ కాంత్, ఉమిత్యాల కర్రెప్ప,నాగిరెడ్డి, ముంగిలి విరేష్,అంపిరెడ్డి, గంగనపల్లి జయన్న, వీరేష్, అత్రాస, ఈరన్న,వెంకటాపురం గోవిందు కొండయ్య, తిరుమలి, వెంకటేష్, కేటి రెడ్డి దోడ్డి నాయకులు పాల్గొన్నారు..

## జోగులాంబ టెంపుల్ ఈ ఓ దీప్తి రెడ్డి పై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు



అలంపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఈవో దీప్తి రెడ్డి పైహో ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేశారు.కూరగాయల టెండర్ దారు అన్య మతస్తురాలు కారణంగాహోకూరగాయల టెండర్ రద్దు చేసిన నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకుల తో కలసి అలంపూర్ పోలీస్ స్టేషన్ లో కూరగాయల టెండర్ దారు శ్రీలత పిర్యాదు చేశారు దర్యాప్తు చేస్తున్న పోలీసులు..

## దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ప్రదర్శన విజయవంతం చేయండి



వెల్దండ అక్టోబర్ 25 (వు దయం ప్రతినిధి) ఎమ్మార్పీఎస్ మందకృష్ణ కృష్ణ మాదిగ నేతృత్వంలో నవంబర్ 01 న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడి గాని పెళ్లి రాజు పిలుపునిచ్చారు శనివారం వెల్దండ మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం ముందు మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి మంగళగిరి శ్రీను మాదిగ అధ్యక్షతన . నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన మూర్తి బి ఆర్ గవాయి గారి పై దాడిని నిరసిస్తూ గవాయి మీద దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ అను వ్యక్తి నీ మీద కేసు పెట్టి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని దళితుల ఆత్మ గౌరవ మహా ర్యాలీ ప్రదర్శన లో వివిధ సంఘాల, రాజకీయ, ప్రజా సంఘాల దళితులు పాల్గొనాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బల్లె జగన్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి,బహుజన వాది కానుగుల జంగయ్య,మాలమహానాడు రాష్ట్ర నాయకుడు నిరంజన్ గారు, మంగళగిరి సత్యం గారు, %వీ=ూా% గ్రామా కమిటీ నాయకులు ట్యాటు రమేష్ మాదిగ, %వీ=ూా% మండల నాయకులు చొక్కన్న పెద్దయ్య మాదిగ, అంజయ్య, నవీన్ మాదిగలు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి



మంథని: డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంథని పట్టణం కాకతీయ హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కో కరికులర్ యాక్టివిటీలో భాగంగా డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఫ్రాలికి ముఖ్యఅతిథిగా పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సాగర్ పాల్గొని ప్రసంగించారు. డ్రగ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాల జోలికి ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి, కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి, పోలీస్ ఉన్నత అధికారులు, కాకతీయ పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా లింగాల కమల్ రాజు జన్మదిన వేడుకలు.



మధిర,అక్టోబర్25(వుదయం ప్రతినిధి) : మధిర పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మదిర నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అనాధలకు, వృద్ధులకు, మతిస్థిమితం లేనివారికి ఆదరణ సేవ ఫౌండేషన్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మధిర పట్టణ,మండల మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలిహా



అలంపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): అలంపూర్ నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా పిడుగుపాటుకు గురై మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని శనివారం హైదరాబాదులోని సీఎం రేవంత్ రెడ్డి ఓఎస్ డి వేముల శ్రీనివాసులుకి అనంతరం విపత్తుల నిర్వహణ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఐజ మండలం భూంపురం,రాజోలి మండలం ముండ్ల దీన్నే వివిధ గ్రామాలలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన నలుగురు బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 లక్షల రూపాయల పరిహారం అందించి వారికి ఇతర ప్రభుత్వ పథకాలను అందజేయాలని కోరారు.

## కట్టకింది తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకున్న అయిజ పట్టణ ఎస్ఐ సతీమణి



అలంపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): కార్తీక మాసం మొదటి శనివారం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాస రావు సతీమణి శ్రీశ్రీశ్రీ స్వయంభు కట కింది తిమ్మప్ప స్వామి వార్లను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయం వారు శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## సూపర్ సింబోలా మైక్రోనూట్రింట్ కంపెనీ నకిలీ మందులు తయారు తనిఖీ చేసిన మండల ఏఓ...ఎస్ఐ



అలంపూర్ అక్టోబర్ 25( వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం పులికల్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా సూపర్ సింబోలా మైక్రోనూట్రింట్ కంపెనీ పేరు పెట్టి నకిలీ మందులు తయారు చేస్తూ రైతులను వీరేష్ అనే వ్యక్తి మోసం చెస్తున్నాడు.ఈ విషయం ఆలస్యంగా వెలుగు లోకి రావడంతో సమాచారం మేరకు స్థానిక అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాసరావు, అయిజ మండల అగ్రికల్చర్ ఏవో జనార్దన్ రావు తనిఖీ చేపట్టారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది...

# పాత్రికేయులు సామాజిక సేవకులు - ఈర్ల సమ్మయ్య



పెద్దపల్లి జిల్లా: అక్టోబర్ 25 (వుదయం) ప్రతినిధి: పాత్రికేయులు సామాజిక సేవకులని, పాత్రికేయ వృత్తి కత్తి మీద సాములాంటిదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన ప్రముఖ సీనియర్ పాత్రికేయులు రావి కోటేశ్వరలింగం (శ్రీరాంపూర్), జిలుకర రమేష్ (మొట్లపల్లి)లను వారి నివాసాల్లో పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన రావి కోటేశ్వరలింగం వైద్యుల సూచన మేరకు గత నాలుగు నెలలుగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఈర్ల సమ్మయ్య ఆయనను ఇంటికి వెళ్లి పరామర్శించారు. అలాగే, కాలి గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకుని తాజాగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన జిలుకర రమేష్‌ను కూడా మొట్లపల్లిలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఇద్దరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ, "పాత్రికేయ వృత్తి ఎంతో గొప్పది. సమాజంలో మార్పు తీసుకురావడానికి రాత్రింబగళ్లు కష్టపడే పాత్రికేయులు నిజమైన సేవకులు" అని అన్నారు.

ఈ సందర్భనలో డప్పు కళాకారుడు పాల శంకర్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 25 (వు దయం ప్రతినిధి) హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల తో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ పలు కాలనీలలో ప్రచారం నిర్వహించారు. పలు వార్డులలో తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు ఓటు వేయాలని కోరారు రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న. సంక్షేమ పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుస్తకాల రాహుల్, సంతు యాదవ్, జంగయ్య గౌడ్, దున్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్స్ 4వ రాష్ట్ర మహాసభలు


- పోస్టర్ విడుదల



గద్వాల అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) 4వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షురాలు పద్మ, ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ రాష్ట్రా నాలుగవ మహాసభలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 26,27,తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్నాయని తెలిపారు.క్రౌన్ గార్డెన్ ఫంక్షన్ హల్ లో జరిగే మహాసభలలో భాగంగా మొదటి రోజు బహిరంగ సభ,రెండవ రోజు ప్రతినిధుల సభ ఉంటుందని తెలిపారు ప్రభుత్వం ఆశాలకు 18000 ఫిక్స్ వేతనం చెల్లిస్తామని పియఫ్, ఈఎస్ఐ కల్పిస్తామని ఏఎన్ఎం జిఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఏఎన్ఎం జిఎన్ఎం పోస్టులలో డైరెక్ట్ ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తామని లేదా వేయిటేజి మార్కులు నిర్ణయిస్తామని వంటి అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగ ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా అదనంగా చేయించిన పనులకు డబ్బులు ఇవ్వకుండా అదనపు పని భారలను మోపుతూ ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర మహాసభలకు ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులతో పాటు సీఐటీయు రాష్ట్ర నాయకత్వం హాజరు కానుందని తెలిపారు మహాసభలలో ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు చేసిన పోరాటాలు సాధించిన విజయాలు భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించు కుంటామని తెలిపారు.26 న జరిగే బహిరంగ సభకు జిల్లాలోని ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ కోరారు ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బీచుపల్లి,ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కాంతమ్మ,ఆశాలు మేరీ, సుజాత, గోవిందమ్మ పార్వతమ్మ,కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో ఘనంగా రక్తదాన శిబిరం

- 80 యూనిట్ల రక్తం సేకరణ




కరీంనగర్ అక్టోబర్25(వుదయం ప్రతినిధి) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని, కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల (పీటీసీ)లో శనివారంనాడు ''GIVE BLOOD - SAVE LIFE'' నినాదంతో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజం కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వారి త్యాగాల వలనే నేడు మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని పేర్కొన్నారు. పీటీసీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన కళాశాల అధికారులను సీపీ అభినందించారు.కళాశాల ప్రిన్సిపల్, అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య మాట్లాడుతూ, ఈ క్యాంపు ద్వారా సేకరించిన మొత్తం 80 యూనిట్ల రక్తాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ డీఎస్పీ బి. మోహన్, జి. విజయపాల్ రెడ్డి, సి.హెచ్. మల్లికార్జున్, బి గంగాధర్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, రమేష్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను వెంటనే చెల్లించండి

## రైతుల చలో కలెక్టరేట్ ధర్నాలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



వరంగల్ కలెక్టరేట్ ముందు రైతుల బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలంటూ ఏఐకేఎఫ్ నాయకుల ధర్నా

**వరంగల్ అక్టోబర్ 25 వుదయం ప్రతినిధి** అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో రైతుల యాసంగి వరి ధాన్యం బోనస్ తక్షణమే చెల్లించాలని, సకాలంలో వరి పత్తి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని, మార్కెట్ దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వం అని చెబుతూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత యాసంగిలో కొనుగోలు కేంద్రాల ద్వారా మూడు లక్షల టన్నుల ధాన్యాన్ని లక్షలాది మంది రైతుల వద్ద సేకరించి నాలుగు నెలలు దాటిన రైతులకు రావలసిన 1168 కోట్ల రూపాయల బోనస్ డబ్బులను మాత్రం రైతులకు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు మంత్రులు ప్రభుత్వ యంత్రాంగం సకాలంలో జీతాలు అలవెన్సు తీసుకుంటూ అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం రావాల్సిన డబ్బులను ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాలం వరి ధాన్యం సైతం చేతికి అందే స్థితిలో ఉన్నదని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే రైతుల బోనస్ డబ్బులను అందించాలని లేకపోతే రైతులను సమీకరించి ఎమ్మెల్యేలు మంత్రుల ఇండ్లను ముట్టడించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం ముందస్తు రైతుల పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడం తమ పంటలను అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం దళారులకు మేలు చేస్తుంది రైతులకు కాదు. మొక్కజొన్న రైతులు మద్దతు ధర కన్నా 500 నుంచి 600 రూపాయలు క్వింటాకు నష్టపోయారని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం ఎంతవరకు సమంజసమన్నారు. పత్తి దిగుబడి తగ్గి రైతులు ఇబ్బందులు పడుతుంటే పండిన కొద్ది పాటి పంటను దళారులు క్వింటాకు 6000 మించి కొనడం లేదని దాంతో 2100 రూపాయలు క్వింటాకు నష్టపోతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే సిసిఐ కొనుగోలు కేంద్రాలను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి మద్దతు ధరతో వరి పత్తి పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ అధికారికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగతి మల్లికార్జున్, గోనె రామచందర్, నర్ర ప్రతాప్, వంగల రాగసుధ, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, రైతులు పాల్గొన్నారు. వరంగల్ కలెక్టరేట్ ముందు రైతుల బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలంటూ ఏఐకేఎఫ్ నాయకుల ధర్నా.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి..

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.. స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..



**ములుగు అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)** ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరకాస్తులను త్వరగ పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్టోబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి):**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద డి ఆర్ ఓ విజయలక్ష్మి తో కలసి వర్ధన్న పేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్‌లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్లయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ యస్ పాయింట్ ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు వంటివి సరైన నాణ్యతతో, సరైన బరువుతో సరఫరా అవుతున్నాయో లేదో ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని డి ఎస్ ఓ, పౌర సరఫరాల డిఎం, తహశీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలి పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**హనుమకొండ, అక్టోబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి):**

డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండిరగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహరిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని. చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని. సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపొందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుండాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని, పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామితో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# కట్టకింది తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకున్న

## అయిజ పట్టణ ఎస్ఐ సతీమణి



**అలంపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)**

కార్తీక మాసం మొదటి శనివారం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాస రావు సతీమణి శ్రీశ్రీశ్రీ స్వయంభు కట కింది తిమ్మప్ప స్వామి వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం వారు శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నకిలీ మందులు తయారు తనిఖీ చేసిన మండల ఏఓ...ఎస్ఐ



**అలంపూర్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం పులికల్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా సూపర్ సింబోలా మైక్రోనూట్రింట్ కంపెనీ పేరు పెట్టి నకిలీ మందులు తయారు చేస్తూ రైతులను వీరేష్ అనే వ్యక్తి మోసం చెస్తున్నాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు లోకి రావడంతో సమాచారం మేరకు స్థానిక అయిజ పట్టణ ఎస్సై శ్రీనివాసరావు, అయిజ మండల అగ్రికల్చర్ ఏవో జనార్దన్ రావు తనిఖీ చేపట్టారు. ఇంకా పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# జోగులాంబ టెంపుల్ ఈ ఓ దీప్తి రెడ్డి పై ఎస్సి, ఎస్టీ కేసు నమోదు



**అలంపూర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి)**


జోగులాంబ గద్వాల జిల్లా అలంపూరు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఈవో దీప్తిరెడ్డిపై ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేశారు. కూరగాయల టెండర్‌దారు అన్య మతస్తురాలు కారణంగా కూరగాయల టెండర్ రద్దు చేసిన నేపథ్యంలో ప్రజా సంఘాల నాయకులతో కలసి అలంపూర్ పోలీస్ స్టేషన్‌లో కూరగాయల టెండర్ దారు శ్రీలత పిర్యాదు చేశారు దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# సీనియర్ అడ్వకేట్ యాదగిరి మృతి



**ఖానాపురం, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):** మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన సీనియర్ అడ్వకేట్ వల్లపు యాదగిరి(71) అనారోగ్యంతో మహబూబాబాద్ లో మృతి చెందగా మృతదేహాన్ని గ్రామపార్టీ అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్ మృతదేహంపై పూలమాలవేసి మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిసానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు గిరగాని నరసయ్య, మండల ప్రచార కార్యదర్శి పసునూరి వెంకన్న, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నారాగాని సమ్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ఖానాపురం, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిది):** నాగుల చవితి పండుగను పురస్కరించుకొని మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా ఆలయాల వద్ద పుట్టల వద్ద మహిళలు పసుపు కుంకుమ వేసి భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి నైవేద్యాలను పుట్టల వద్ద పెట్టి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ఆలయాల వద్ద అర్చక స్వాములు పర్వతపు శివప్రసాద్ శాస్త్రి, వేణు తోపాటు ఆయా ఆలయాల అర్చకులు భక్తులకు ప్రత్యేక పూజలు చేసి శేటగోపం పెట్టి తీర్థ ప్రసాదాలను ఆయా అర్చక స్వాములు భక్తులకు అందజేశారు.

# ఇసుక లోడింగ్ లో జాప్యం లారీ డ్రైవర్ల ఆందోళన



**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బిగ్లూర్ ఇసుక క్వారీలో తమ లారీలను లోడు చేయడం లేదని లారీ డ్రైవర్లు శనివారం ఆందోళన చేపట్టారు. గత ఐదు రోజులుగా ఇక్కడే ఉండి నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ లారీలను లోడు చేయమని అడిగితే ఇప్పుడే మీ లారీల లోడింగ్ జరగదని ఎక్కడ చెప్పుకుంటారు చెప్పుకోండి క్వారీ సూపర్వైజర్లు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీరో బండ్లు నింపుకుని పంపుతూ నిబంధనలు పాటించకుండా ఇబ్బందులు పెడుతున్నారని ,ఇదే కాకుండా లోకల్ లారీలలో రాత్రి పగలనక ఇసుక నింపుతూ జీరో దందా నడుపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని దూర ప్రాంతాల నుండి వస్తున్న మాకు అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నిబంధనల ప్రకారం తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయం పై సంబంధిత శాఖ అధికారికి వుదయం ప్రతినిధి వివరణ కొరడానికి ప్రయత్నించిన అందుబాటులోకి రాలేదు.

# గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడు కమాలుద్దీన్

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శాఖమూరి



**ఖానాపురం, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మో హన్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖ మూరి హరిబాబు తెలిపారు. నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని గ్రామ కమిటీని కార్యకర్తల సమక్షంలో రెండవసారి ఎస్ కే కమాలుద్దీన్ ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షుడి తోపాటు కార్యనిర్వాహక అధ్యక్షులుగా బొంత శ్రీను, భూక్య రాములును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, మండల సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, జిల్లా నాయకుడు దేవినేని వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం

**జయశంకర్ భూపాలపల్లి అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి):** గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో అంగన్వాడి టీచర్ నిర్లక్ష్యం చేస్తున్నారని మహాదేవపూర్ మండలకేంద్రానికి చెందిన కుతుబోద్దీన్ అనే యువకుడు శనివారం ప్రకటనలో ఆరోపించారు. మండల కేంద్రంలోని ఐదవ వార్డు పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో తన భార్య గర్భని సమయంలో పేరు నమోదు చేసుకున్న కొంతకాలం పౌష్టికాహారం అందించారని ప్రసవానికి వెళ్లి వచ్చాక బాలింతలకు అందించే పౌష్టికాహారం కోసం అంగన్వాడి కేంద్రానికి వెళ్ళగా మీ పేరు డిలీట్ అయిందని ప్రస్తుతం పౌష్టికాహారం అందించలేదని అంగన్వాడీ టీచర్ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని అలా ఎలా డిలీట్ అవుతుందని ప్రశ్నించగా అంగన్వాడీ టీచర్ కుటుంబ సభ్యులు జోక్యం చేసుకొని అలానే డిలీట్ అవుతుందని ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని దబాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సిడిపిఓ ను ఫోన్లో సంప్రదించగా గ్రామంలో లేకుంటే పేరు డిలీట్ అవుతుందని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ విచారణ చేపడతామని తెలిపారని వెల్లడించారు. ప్రసవానికి వెళ్లిన వారి పేరు ఎలా డిలీట్ చేస్తారని ప్రశ్నించారు ఇలా అయితే అంగన్వాడి సెంటర్లలో పౌష్టికాహారం నిరక్షరాసులకు అందించడంలో సెంటర్ లోని సిబ్బంది ఏ విధంగా వ్యవహరిస్తారో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు ఈ విషయంపై విచారణ చేపట్టి గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

## మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్



**వర్ధన్నపేట అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సైనికులు లాగా మహిళా కాంగ్రెస్ పార్టీ నీ క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి,గ్రామ స్థాయి నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ వర్ధన్న పేట మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్ అన్నారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పార్వతమ్మ ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ సమక్షంలో ఇల్లంద మహిళా గ్రామ కాంగ్రెస్ కమిటీనిఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సట్ల మాధవి, ఉపాధ్యక్షురాలుగా పాల రమా, పాలబోయిన సుభద్ర, కార్యదర్శిగా నిమ్మనబోయిన అనసూర్య, ప్రధాన కార్యదర్శిగా తాటికాయల మంజుల, సహాయకురాలిగా మంద ఏలేంద్ర, సభ్యులుగా చిన్నబోయిన స్వప్న, మల్లెపాక సారమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ తెలిపారు. ఈ సందర్భంగా కారుణ ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ఆనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు పెద్దపీటవేయడంజరుగుతుందన్నారు. మహిళలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. నేడు రాష్ట్రంలో ఏ పథకం అమలు చేయాలన్న మహిళల పేరు మీదనే అమలు చేయడం మహిళల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవ మర్యాదలు ఏంటో తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎద్దు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు మంద భాస్కర్, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ మైదం బుచ్చిమల్లు,అయినవోలు దేవాలయ డైరెక్టర్ గుంటి కుమారస్వామి,మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య గౌడ్, తాటియాల రాములు, నిమ్మనబోయిన పైడి, మల్లెపాక సమ్మయ్య, కడమంచి జనార్ధన్, దీకొండ ఉపేందర్, బచ్చన్న, దేవేందర్, బొమ్మెర స్వామి, మహిళా కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం ఐజేయూ జిల్లా అధ్యక్షులు రాంచందర్



**రాయపర్తి అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):** వరంగల్ జిల్లా కేంద్రంలోనీ పీఎం ఆర్ గార్డెన్‌లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐజేయూ జిల్లాఅధ్యక్షులు శ్రీ రాంరాంచందర్ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశంలో జర్నలిస్టల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి జిల్లాలో ఉన్న ప్రతి ఐజేయూ జర్నలిస్ట్‌కు ఐడి కార్డు, బైక్ స్టిక్కర్, ఇన్సూరెన్స్‌లపై కమిటీ సమావేశంలో తీర్మానించారు. అనంతరం జిల్లా కమిటీ పూర్తీ కమిటీని నియమించారు. ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ట్రెజరర్‌గా నాజర్ భాయ్, ఈసి మెంబర్ మునుగోటి అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాయపర్తి మండలానికి చెందిన న్యూస్ సీనియర్ రిపోర్టర్ మహమ్మద్ నాజర్ భాయ్ ని ఐజేయూ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ కోశాధికారి (ట్రెజరర్)గా ఎన్నుకున్నారు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన మునుగోటి అనిల్ కుమార్‌ను ఈసి మెంబర్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాజర్ భాయ్, అనిల్ మాట్లాడుతూ తమను జిల్లా కమిటీ లో ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు శ్రీరాం రాంచందర్, రాష్ట్ర కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను జిల్లా, రాష్ట్ర కమిటీల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన జర్నలిస్ట్ లకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్‌లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## దెందుకూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,నాగేంద్రస్వామి ఆలయం లో ఘనంగా నాగుల చవితి పూజలు.




మధిర,అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): నాగులచవితి పర్వదినం సందర్భంగా దెందుకూరు లో కొలువైవున్న శ్రీ కృష్ణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి,నాగేంద్రస్వామి ఆలయం లో బ్రాహ్మ ముహూర్తం నుండే పూజారి ప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు పూజలు చేశారు. దెందుకూరు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు తరలివచ్చి భక్తి శ్రద్ధతో పూజలు నిర్వహించారు.దీపావళి అమావాస్య తరువాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ అంటారు.కొందరు శ్రావణ శుద్ధ చతుర్థి నాడు కూడా ఈ పండుగ జరుపుకుంటారు. నాగుల చవితి సందర్భంగా పుట్టకు పూజలు చేస్తారు. ప్రకృతి మానవ మనుగడకు జీవనాధారమైనది కనుక దానిని దైవస్వరూపంగా భావించి పూర్వీకులు చెట్టును,పుట్టను,రాయిని,రప్పను, కొండను,కోనను,నదిని,పర్వతాన్ని సమస్త ప్రాణి కోటి ని దైవస్వరూపంగా చూసుకొంటూ పూజిస్తూవస్తున్నారు. అందులో భాగంగానే నాగుపామును నాగరాజుగా,నాగదేవతగా పూజిస్తూ వస్తున్నారు. ఈ పాములు భూమి అంతర్భాగమందు నివసిస్తూ భూసారాన్ని కాపాడే ప్రాణులుగా సమస్త జీవకోటికి నీటిని ప్రసాదించే దేవతలుగా తలచేవారు. ఇవి పంటలను నాశనంచేసే క్రిమికీటకాదులను తింటూ, పరోక్షంగా రైతుకు పంటనష్టం కలగకుండా చేస్తాయి. అలా ప్రకృతి పరంగా అవి మనకు ఎంతో సహాయపడుతూ ఉంటాయి.

## ఘనంగా బి, ఆర్, ఎస్, పార్టీ జెండా ఆవిష్కరణ



దమ్మపేట అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): కేంద్ర బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు మరియు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సూచనలతో శనివారం దమ్మపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు .అనంతరం దమ్మపేట జయలక్ష్మి టాకీస్ వద్ద చిన్నపాటి తాకిడికి పడిపోయిన సెంట్రల్ లైటింగ్ స్థంభాన్ని పరిశీలించి అదే మార్గంలో ఉన్న గుంతల వద్ద గుంతలతో సెల్ఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో సుభిక్షంగా ఉన్న గ్రామాలు నేడు అవినీతిలో కూరుకుపోయాయని,స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఎప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్దామా అని గ్రామాల్లో ప్రజలు సిద్ధంగా ఉన్నారని. దమ్మపేట మండల కేంద్రాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే ఒక మంచి ఆలోచనతో ఆ నాటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దృష్టికి తీసుకువెళ్లి 5కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు మంజూరు చేయించి పనులను 2023లో ప్రారంభించారని.కానీ ఈ అసమర్థ ప్రభుత్వం నాసిరకపు పనులు చేస్తూ ప్రజా ధనాన్ని వృధా చేస్తుందని.అధికారంలోకి వచ్చి 2సంవత్సరాలు అవుతున్నా ఇంకా గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై పడి ఏడవడమే సరిపోతుందని.వర్షాకాలంలో సహజంగా తారు రోడ్లపై గుంతలు పడతాయని వాటి పూడ్చాల్సిన బాధ్యత ప్రభుత్వనిదైన్నప్పటికీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ స్థానికంగా ఉ ండే ప్రజలను ప్రయాణీకులను ఇబ్బంది పెట్టడం సరికాదని.వెంటనే సెంట్రల్ లైటింగ్ పనులను అధికారులు పర్యవేక్షిస్తూ, ప్రజా ధనాన్ని వృధా అవకుండా కాపాడాలని అలాగే గుంతలు పడ్డ రోడ్లపై మరమ్మతులు వెంటనే చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రావు జోగేశ్వరావు,మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జున రావు,నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం ,మండల నాయకులు అంకత ఉమ మహేశ్వరావు,జలగం వాసు,ఊప సర్పంచ్ దారా యుగుందర్, నాయకపోడు సంఘం జిల్లా అధ్యక్షులు రావుల శ్రీనివాసరావు,తుమ్మల లక్ష్మనరావు, మండల ఉ పాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,యూత్ మండల అధ్యక్షులు మండవ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు దేవరపల్లి అజయ్ ,అబ్దుల్ జిన్న, తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్



బెల్లంపల్లి, అక్టోబర్25 (వుదయం ప్రతినిధి): పోలీసుల త్యాగాలను మరువకూడదని, విద్యార్థి దశ నుండే పౌర సేవలను పొందాలని తాండూరు ఎస్ఐ కిరణ్కుమార్ విద్యార్థులకు వివరించారు. శనివారం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించి ఆయన మాట్లాడారు. పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, పౌరులు పొందాల్సిన సేవలు, డయల్ 100, షీ టీం, సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాల గురించి, రిసెప్షన్, స్టేషన్ రైటర్, వీహెచ్ఎఫ్సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, ఆయుధాలు భద్రపరచు రూమ్, సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని, మోటర్ వాహనాల చట్టాల గురించి, వివిధ రకాల బందోబస్తు గురించి, సమాజంలో పోలీసుల పాత్ర, కర్తవ్యాల పై విద్యార్థులకు సమాచారం అందించారు. నేర నివారణలో పోలీసుల పాత్రను వివరించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. నేరస్తులను ఫింగర్ ప్రింట్ విధానం ద్వారా గుర్తుపట్టే టెక్నాలజీ, ఫ్రెండ్లీ పోలీసింగ్ పై అవగాహన కల్పించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలని, ఏదైనా సమస్యతో వచ్చే బాధితులకు కార్పొరేట్ స్థాయిలో భరోసా, నమ్మకం కలిగే విధంగా పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి బాధితుల సమస్య తెలుసుకుని వారు చెప్పిన సమస్యను తెలుసుకొని వారిని పై అధికారులను కలిపించడం త్వరితగతిన సమస్య పరిష్కారానికి చట్టపరిధిలో చూస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులు ఇంటికి వెళ్లగా తమ తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు, బంధువులకి, చుట్టుపక్కల వారికి ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలని, పోలీసులు ఎప్పుడు ప్రజల రక్షణ కోసమే ఉన్నారని వారికి తెలియచేయండి అని సూచించారు. చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాలను మారుస్తుందని, విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సై ఎమ్మార్వో లను సన్మానం






అన్నపురెడ్డిపల్లి అక్టోబర్ 25:( వుదయం ప్రతినిధి): నూతనంగా అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు చేపట్టిన విజయ్ సింహారెడ్డిను నూతన తాసిల్దారుగా గంట ప్రతాప్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్యవైశ్య మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాంధీ, జంగాల శ్రీనివాసరావు, దోసపాటి శంకర్రావు, వనమా శీను, వేముల నగేష్, కొత్తగూళ్ల సీతయ్య, గోళ్ళ పుల్లారావు, దారా ప్రదీప్ కృష్ణ, కొత్తగుళ్ల మహేష్, వేముల రాకేష్, గుండాల సునీల్, యాదాల వెంకటేశ్వర్లు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఘనంగా నాగుల చవితి వేడుకలు



మధిర,అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): మధిర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు వేంచేసి ఉన్న శ్రీ అభయ నాగేంద్ర స్వామి దేవాలయం నందు శనివారం నాగుల చవితి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభయ నాగేంద్ర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి పాలు పోయడం జరిగింది. శ్రీమాన్ శేషాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్రావు మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టలో పాలు పోసి తదుపరి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## తమ్మరలో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు



కోదాడ ,అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): కోదాడ పట్టణ పరిధిలోని తమ్మర నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నాగుల చవితి వేడుకలు శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం తెల్లవారుజాము నుంచే మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి స్వామి వార్లకు అభిషేకాలు నిర్వహించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సుబ్రమణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండువగ జరిపారు.భారీగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.


## అర్హత లేని ఉపాధ్యాయులను తొలగించాలి



ఖానాపూర్, అక్టోబర్ 25(వుదయం విలేఖరి) ప్రైవేటు పాఠశాలలో అర్హత లేని ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయడం సరికాదని బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేష్ అన్నారు. శనివారం రోజున ఆయన బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ఉట్నూర్ ఎంఈఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత లేని ఉపాధ్యాయులచే విద్య భోధన చేయడం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, కనీస అర్హత లేని ఉపాధ్యాయులకు ఉపాధి అవకాశం కల్పించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముజీబ్ దూట మహేందర్ బాబా టైగర్ అజ్మీరా జయచంద్ర క్రాంతి కుమార్ బొడ్డు నరేష్ మరికంటి కిరణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకయ్య నాయుడు చేతుల మీదుగా రైతు నేస్తం అవార్డు అందుకోనున్న

### – ఆలపాటి రామచంద్ర ప్రసాద్



దమ్మపేట అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు అయిన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ ఆదివారం రైతు నేస్తం అవార్డును అందుకోనున్నారు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ భాగాల్లో ఆయా రంగాల్లో నైపుణ్యం గా రాణిస్తున్న వారికి ఈ అవార్డు ఇవ్వనున్నారు దీంట్లో భాగంగా ఆలపాటి గారికి రైతుల తరఫున ఈ గౌరవం దక్కింది:. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు కు అత్యంత అభిమానిగా ఉండే ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తెలంగాణలో పామాయిల్ విస్తరణ కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో, పాటు కృషి చేస్తున్నారు తెలంగాణ ఆయిల్ ఫామ్ రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి తుమ్మలతోపాటు అనేకసార్లు ఆలపాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు అలాగే ఈ మధ్యకాలంలో పామాయిల్ సాగుపై మలేషియా వెళ్ళిన బృందంలో ఆలపాటి కూడా ఉన్నారు స్వతహాగా పామాయిల్ రైతు అయిన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ పామ్ ఆయిల్ పంటపై పూర్తి అవగాహన ఉంది ఈ దశలో రైతు నేస్తం కింద ఎంపికైన ఆలపాటి రామచంద్ర ప్రసాద్ కు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గారి చేతుల మీదుగా హైదరాబాదులోని స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు ఈ అవార్డును అందుకోనున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా పాల్గొనున్నారు దమ్మపేట మండలానికి చెందిన ఆలపాటి కి అవార్డు రావడంతో అభిమానులు పామాయిల్ రైతులు అధిక సంఖ్యలో ఆదివారం హైదరాబాదు వెళ్ళనున్నారు

## ఎవరికోసం టాయిలెట్స్ నిర్మాణం ఆపుతున్నారు



బెల్లంపల్లి, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): తాండూరు మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక ఒకటి రెంటికి ఇబ్బందులు పడుతున్నారని మరుగుదొడ్లు నిర్మించాలని గత కొన్నేళ్లుగా వివిధ పార్టీల నాయకులు ఎందరో ప్రజా ప్రతినిధులు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వగా స్వచ్ఛ భారత్ లో భాగంగా కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శనివారం సంతలో పంచాయతీ పండ్ రూ. 90 వేలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూ. రెండు లక్షల పదివేలతో పబ్లిక్ టాయిలెట్స్ మంజూరు కావడంతో జులై 11 న మండల అధికారులు ముగ్గు పరిచి శంకుస్థాపన చేశారు. అది మొదలు పెట్టిందే తరువాయి కొందరు రాజకీయ నాయకులు అక్కడ నిర్మాణం చేపట్టద్దని అధికారులపై ఒత్తిడి చేశారు అప్పటి నుండి ఆగస్టు వరకు నిర్మాణం పనులు ప్రరంభించకపోవడంతో వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని ఆగస్టు 22న బీజేపీ లీడర్లు ఎంపిడివో కు వినతిపత్రం సమర్పించారు. వుదయం దినపత్రికలో ముగ్గు పరిచారు నిర్మాణం వదిలేశారు అని కథనం రావడంతో అధికారులు స్పందించి కాంట్రాక్టర్ను ఆదేశించడంతో మళ్ళీ నిర్మాణ పనులు ప్రారంభించి బేస్ మెంట్ వరకు చేపట్టారు. అప్పటి నుంచి నేటి వరకు నిర్మాణం ఆగిపోయింది. ప్రజల బాగోగులు చూడాల్సిన కొందరు రాజకీయ నాయకులు అభివృద్ధికి అడ్డుపడడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయిన పబ్లిక్ స్థలం మరుగుదొడ్లు నిర్మిస్తే వారికొచ్చే నష్టమేమిటో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రాజకీయా నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా త్వరితగతిన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేపట్టాలని లేదంటే జిల్లా అధికారులకు పిర్యాదు చేస్తామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

- ఎమ్మెల్యే జారే చేతుల మీదుగా అందజేత



దమ్మపేట అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి):అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా వేంసూరు మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావు కి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం. యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. కొన్ని రోజుల క్రితం దిద్దుపూడి గ్రామానికి చెందిన జుంజునూరి వెంకటేశ్వరరావు కి కరెంటు షాక్ తగిలి తీవ్రమైన గాయాలతో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు . ట్రీట్మెంట్ చేపించుకోవడానికి డబ్బు లేక ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న విషయాన్ని తెలుసుకున్న యువ భారత్ శక్తి ఫౌండేషన్ దాతల సహాయ సహకారాలతో సోషల్ మీడియా ద్వారా అతని ట్రీట్మెంట్ కోసం రూ. 1,00,000/- ఫండింగ్ చేయడం జరిగింది. ఆ మొత్తం లక్ష రూపాయలు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్న జుంజునూరి వెంకటేశ్వరరావు కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం చేసిన దాతలకు మరియు ఆ కుటుంబాన్ని ఆదుకున్న యువభారత శక్తి ఫౌండేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు

## భార్య ను కత్తితో పొడిచిన భర్త



జన్నారం, అక్టోబర్ 25(వుదయం విలేఖరి) భార్య కాపురానికి రావడంలేదని భర్త ఆవేశంతో కత్తెరతో పొడిచి హత్యాయత్నం చేసిన సంఘటన జన్నారం మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన అనితకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లికి చెందిన సూర అశోక్ కు 2021లో వివాహం జరిగింది.వీరికి 3 ఏళ్ల వయసు ఉన్న బాబు ఉన్నాడు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లిన సూర అశోక్ శుక్రవారం విదేశాల నుండి స్వగ్రామానికి తిరిగి వచ్చాడు.అశోక్ భార్య మీద అనుమానంతో కాపురానికి రావడం లేదంటూ శనివారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఉన్న భార్య పై మిషన్ కత్తెరతో మెడ భాగంలో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు ఆంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో బాధితురాలిని హుటాహుటిన లక్షటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఎస్సై వివరించారు.దీనిపై తమకు ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ అన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు త్వరగా కోలుకోవాలని పాదయాత్ర



లక్షెట్టిపేట, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి,త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలో పాల్గొనాలని ఆశిస్తూ మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ శనివారం సూరారం గ్రామం నుండి దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేశారు. శనివారం కాలినడక వెళ్లి సత్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్షెటిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు కాలినడకన వెళుతున్న మల్లికార్జున్ ను ఘనంగా స్వాగతించి, పూలమాలలు వేసి ఆయన వెంట పాదయాత్ర చేశారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యం మెరుగుపడి ప్రజాసేవ లోకి రావాలని కోరుతూ కాలి నడకన వెళుతున్న మల్లికార్జున్ ను పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బియ్యాల తిరుపతి, మాజీ సర్పంచ్ బియ్యాల సుధాకర్, మాజీ వైఎస్ ఎంపీపీ పెండెం రాజు, మైనారిటీ సీనియర్ నాయకులు మహ్మద్ షేక్ అలీ, కాంగ్రెస్ నాయకులు లింగంపెల్లి తిరుపతి, సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుతలో ప్రాధాన్యత ఇవ్వాలి



బెల్లంపల్లి,అక్టోబర్25 (వుదయం ప్రతినిధి): మంచిర్యాల జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడతలో ప్రాధాన్యత ఇవ్వాలని, సోమగూడెం వద్ద ఉన్న టోల్ ప్లాజాలో స్థానిక విలేకరులకు రాకపోకలలో మినహాయింపు ఇవ్వాలని, మరియు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనాథ్, సతీష్, ఈసీ మెంబర్లు వేణుగోపాల్ గౌడ్, సందీప్ ,వీరస్వామి, సురేష్ ,సురేందర్ ,నరేష్ ,భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# బిజినెస్



## రిలయన్స్ ఏఐ వెంచర్‌లో మెటాకు వాటా



ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏఐ సేవలపై దృష్టిపెట్టింది. ఈ సంస్థ ఏర్పాటు చేయబోయే జాయింట్ వెంచర్ రిలయన్స్ ఇంటెలిజెన్స్‌లో మెటా పెట్టుబడి పెడుతోంది.

రిలయన్స్ ఎంటర్‌ప్రైజెస్, మెటా ప్లాట్‌ఫామ్‌కు చెందిన అనుబంధ సంస్థ ఫేస్‌బుక్ ఓవర్సీస్, ఐఎన్‌సీ కలిసి ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేస్తున్నాయి. ఈ మేరకు రిల యన్స్ ఇండస్ట్రీస్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఏఐ ఇంటెలిజెన్స్ అనేది ఎంటర్‌ప్రైజెస్ ఏఐ సర్వీసులను అభివృద్ధి, మార్కెట్, డిస్ట్రిబ్యూషన్ చేపట్టనుంది. ఈ జాయింట్ వెంచర్‌లో రిలయన్స్‌కు 70 శాతం, ఫేస్‌బుక్‌కు 30 శాతం వాటా ఉండనుంది. రెండు సంస్థలూ కలిపి ఈ జాయింట్ వెంచర్‌లో రూ.855కోట్లు పెట్టుబడి పెట్టేందుకు అంగీకరించాయి. ఈ జేవీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గానీ, నియంత్రణ సంస్థల నుంచి గానీ అనుమతులు అక్కర్లేదని రిలయన్స్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.

## భారత్ ట్యాక్సీ వచ్చే నెలలోనే!

ఉబర్, ఓలా వంటి ప్రైవేటు సంస్థలకు దీటుగా భారత ప్రభుత్వం తలపెట్టిన యాప్ ఆధారిత కోఆపరేటివ్ క్యాబ్ సర్వీస్ 'భారత్ ట్యాక్సీ' వచ్చే నెల నుంచి దిల్లీలో ప్రయోగాత్మకంగా అందుబాటులోకి రానుంది. ఈ సహకార ట్యాక్సీని కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ, నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ అభివృద్ధి చేశాయి. తొలుత 650 మంది సొంతవాహనాలు కలిగిన డ్రైవర్లు దిల్లీలో ఈ సేవలు అందించనున్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే.. డిసెంబరులో దేశంలోని 20 ప్రధాన నగరాలకు అందుబాటులోకి తీసుకు రానున్నారు.



**డ్రైవర్ల కు కమీషన్ బెంగ ఉండ దు:** సహకార సంఘాల మాదిరిగా భారత్ ట్యాక్సీ పని చేస్తుంది. తమ ఆదాయం నుంచి ప్రైవేటు కంపెనీలు 25% వరకు కమీషన్ తీసు కోవడంపై డ్రైవర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. భారత్ ట్యాక్సీలో నమోదు చేసుకున్న డ్రైవర్లు ట్రిప్‌లపై కమీషన్ చెల్లిం చాల్సిన అవసరం ఉండదు. రోజు/వారం/నెలవారీగా నామమాత్ర రుసుము చెల్లిస్తే సరిపోతుంది.

## వెండి పథకాల్లో పెట్టుబడులు

దేశీయ విపణిలో వెండి సరఫరా సాధారణ స్థితికి చేరుకోవడంతో, పలు మ్యూచువల్ ఫండ్ సంస్థలు తమ సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ల (ఎఫ్ఓఎఫ్)లో తిరిగి పెట్టుబడులను అనుమతిస్తున్నాయి. టాటా మ్యూచువల్ ఫండ్, హెచ్‌డీఎఫ్‌సీ, కోటక్, ఆదిత్యబిర్లా సన్‌లైఫ్ సంస్థలు తమ సిల్వర్ ఈటీఎఫ్‌ల్లో కొత్త పెట్టుబడులపై విధించిన తాత్కాలిక ఆంక్షలను తొలగించాయి. అన్ని రకాల కొత్త పెట్టుబడులను తిరిగి అంగీకరిస్తున్నట్లు టాటా తెలిపింది. **సరఫరా మెరుగైనందునే:** కొన్ని వారాలుగా దేశీయ విపణిలో వెండికి తీవ్ర కొరత ఏర్పడింది. పండగల సీజన్ కావడంతో, బంగా రం కొనలేకపోయిన సాధారణ ప్రజలు వెండి ఆభరణాలు, నాణేలు, ఇతర వస్తువులను కొనుగోలు చేసేందుకు మక్కువ చూపారు. ఫలితంగా వెండికి గిరాకీ భారీగా పెరిగింది. దీనికి తోడు సౌరవిద్యుత్ ప్యానెళ్లు, విద్యుత్ వాహనాలు, 5జీ సాంకేతికత వంటి పారిశ్రామిక రంగాల నుంచీ వెండికి అనూహ్యంగా గిరాకీ పెరిగింది. ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే, దేశీయంగా వెండి ధరలకు, ఫ్యూచర్స్ ధరలకు మధ్య వ్యత్యాసం (ప్రీమియం) 5-12% పెరిగింది. ఈటీఎఫ్‌లు భౌతిక వెండి నిల్వలతో అను సంధానమై ఉంటాయి. వెండికి అధిక ప్రీమియం ఏర్పడటం, వాటి నికర ఆస్తి విలువ (ఎన్ఏవీ)పై నేరుగా ప్రభావం చూపింది. ధరల వ్యత్యాసం వల్ల పథకం విలువను సరిగ్గా అంచనా వేయడం కష్టంగా మారింది. ఈ దశలో కొత్త పెట్టుబడులను స్వీకరిస్తే, పాత మదుపరులతో పాటు, కొత్తగా వచ్చేవారూ నష్టపోయే ప్రమాదం ఉందని ఫండ్ సంస్థలు భావించాయి. అందుకే, సిల్వర్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్లలోకి కొత్తగా ఒకేసారి పెట్టుబడి, సిప్, ఎస్‌టీపీ పెట్టుబడులను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు ఫండ్ సంస్థలు ప్రకటించాయి. పాత పెట్టుబడిదారులకు సిప్, ఎస్‌టీపీలు కొనసాగాయి. పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకు, ఇతర పథకాలకు మార్చుకునేందుకు అవకాశం కల్పించాయి. ప్రభుత్వం, నియంత్రణ సంస్థల చొరవతో వెండి దిగుమతులు పెరిగి, సరఫరా మెరుగుపడింది. దీంతో దేశీయ, అంతర్జాతీయ ధరల మధ్య ప్రీమియం అంతరం తగ్గింది. పెట్టుబడులను అనుమతించేందుకు సిల్వర్ ఫండ్ సంస్థలు సిద్ధమయ్యాయి.



## అయిదేళ్ల కనిష్ఠానికి ఉక్కు ధరలు

దేశీయ ఉక్కు రంగం చౌక దిగుమతుల ఫలితంగా కుదేలవుతోంది. అంతర్జాతీయంగా ప్రతికూలతలు నెలకొనడంతో, ఉక్కు ధరలు ఏకంగా అయిదేళ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. టన్ను ఉక్కు ధర రూ.47,000- 48,000 మధ్య ట్రేడవుతున్నట్లు మార్కెట్ డేటా సంస్థ బిగ్‌మింట్ వెల్లడించింది. సమీప భవిష్యత్తులోనూ ఈ బలహీన ధోరణి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేసింది.ప్రస్తుతం హెూల్‌సేల్ మార్కెట్‌లో హాట్ రోల్డ్ కాయిల్ (హెచ్‌ఆర్‌సీ) ధర టన్నుకు రూ.47,150 వద్ద ఉండగా, రీ బార్ (టీఎంటీ) ధర రూ.46,500-47,000 శ్రేణిలో పలుకుతోంది. 2020లో కరోనా పరిణామాల నాటి ధరలు ఇవి. **దిగుమతుల వెల్లువ:** ప్రస్తుతం ఉక్కు ధరల పతనానికి ఎగుమతుల గిరాకీ బలహీనంగా ఉండటమే. ప్రపంచ మార్కెట్‌లో లభ్యత ఎక్కువగా ఉండటం, చైనా వంటి దేశాల నుంచి ఎగుమతులు భారీగా పెరగడం లాంటి పలు కారణాలున్నాయి. ప్రభుత్వం పలు చర్యలు తీసుకున్నప్పటికీ, దేశంలోకి చౌక దిగుమతులు ఆగడం లేదు. దీంతో దేశీయ ఉక్కు పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలోనే వచ్చే సోమవారం (27న) ఉక్కు మంత్రిత్వ శాఖ దిల్లీలో పరిశ్రమ వర్గాలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనుంది. చౌక దిగుమతులు వెల్లువెత్తుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నివేదిక సైతం పేర్కొంది. దేశీయ ఉక్కు పరిశ్రమలో పోటీతత్వాన్ని పెంచేందుకు



విధానపరమైన ప్రోత్సాహకాలు అవసరమనీ సూచించింది. ఈ ఏడాది సెప్టెంబరులో భారత్ 0.79 మిలియన్ టన్నుల ఉక్కును దిగుమతి చేసుకుంది. ఆగస్టులో ఇది 0.69 మెట్రిక్ టన్నులుగా ఉంది. దీంతో మన దేశం వరుసగా ఆరో నెలలోనూ నికర ఉక్కు దిగుమతిదారుగా నిలిచింది. కొరియా, రష్యా, ఇండోనేషియా నుంచి దిగుమతులు పెరిగాయి. చైనా, జపాన్, వియత్నాం, థాయ్‌లాండ్, తైవాన్ నుంచి వస్తున్న దిగుమతులు 2024 సెప్టెంబరుతో పోలిస్తే తగ్గాయి. 2025-26 ప్రథమార్థంలో ఎగుమతులు 40% పెరిగి, 4.43 మిలియన్ టన్నులకు చేరినా కూడా, అంతకంటే దిగుమతులు 0.47 మిలియన్ టన్నులు అధికంగా నమోదయ్యాయి. **ముడిపదార్థాల ధరలు తగ్గలేదు:** ఉక్కు ధరలు పడిపోయినా, వాటి తయారీకి అవసరమైన ముడి పదార్థాల ధరలు ఆ స్థాయిలో తగ్గకపోవడం గమనార్హం. ముడి ఇనుము ధర టన్నుకు రూ.4800-రూ.5,000 వద్ద స్థిరంగా ఉంది. ఇది ఏడాది కనిష్ఠ స్థాయి. కొకింగ్ కోల్ ధర టన్ను 205 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది నెల రోజుల కనిష్ఠస్థాయి. అధిక ఇన్‌పుట్ వ్యయాలు, బలహీన రాబడుల కారణంగా అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో ఉక్కు సంస్థల లాభదాయకతపై తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని బిగ్‌మింట్ అంచనా వేసింది.

# ఆట

## భారత్‌తో మూడో వన్డే.. 236 పరుగులకు ఆసీస్ ఆలౌట్



మూడో వన్డే మ్యాచ్‌లో భారత్‌కు ఆస్ట్రేలియా 237 పరుగులను లక్ష్యంగా నిర్దేశించింది. టాస్ నెగ్గిన ఆసీస్ తొలుత బ్యాటింగ్ చేసింది. భారత బౌలర్ల దెబ్బకు 46.4 ఓవర్లలో 236 పరుగులకు ఆలౌటైంది. ఆతిథ్య బ్యాటర్లలో మ్యాట్ రెన్‌షా (56) హాఫ్ సెంచరీ సాధించాడు. టీమ్ఇండియా బౌలర్లలో హర్షిత్ రాణా 4, సుందర్ 2.. సిరాజ్, కుల్‌దీప్, అక్షర్, ప్రసిద్ధ్‌కృష్ణ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ఆరుగురు భారత బౌలర్లు బౌలింగ్ చేశారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క వికెట్ తీయడం గమనార్హం. 1986 తర్వాత ఇలా ఆసీస్‌పై ప్రతి బౌలరూ వికెట్ తీయడం ఇదే తొలిసారి.

సిడ్నీ పిచ్ బ్యాటర్లకు సహకరిస్తుందనే ఉద్దేశంతో ఆసీస్ బ్యాటింగ్ ఎంచుకుంది. అందుకు తగినట్టుగానే ఓపెనర్లు తొలి వికెట్‌కు అర్ధశతక భాగస్వామ్యం నిర్మించారు. కెప్టెన్ మిచెల్ మార్ష్ (41), ట్రావిస్ హెడ్ (29) దూకుడుతో భారత్‌కు భారీ లక్ష్యం తప్పదని అంతా అంచనా వేశారు. అయితే, సిరాజ్ షార్ప్ బంతిని ఆడబోయిన హెడ్ బ్యాక్‌వర్డ్ పాయింట్‌లోని ప్రసిద్ధ్‌కు చిక్కాడు. ఆ తర్వాత కాసేపటికే మిచెల్ మార్ష్‌ను అక్షర్ బౌల్డ్ చేశాడు. కానీ, మాథ్యూ షార్ట్ (30), అలెక్స్ కేరీ(24)తో కలిసి రెన్‌షా ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. మరోసారి భారత బౌలర్లు విజృంభించి ఆసీస్ వికెట్లను పడగొట్టారు. రెన్‌షా ఇచ్చిన క్యాచ్‌ను విరాట్ కోహ్లీ అద్భుతంగా ఒడిసిపట్టాడు. ఈ ఇన్నింగ్స్‌కు ఇదే హైలైట్. ఆఖర్లో కూపర్ కనోలీ (23), నాథన్ ఎల్లిస్ (16) కాస్త దూకుడుగా ఆడటంతో ఆసీస్ స్కోరు 230 పరుగులు దాటగలిగింది. కీలక సమయంలో ఎల్లిస్‌ను ప్రసిద్ధ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత ఆసీస్ ఇన్నింగ్స్ ముగియడానికి పెద్ద సమయం పట్టలేదు. క్యాచ్ పడుతూ శ్రేయస్ అయ్యర్ గాయపడ్డాడు. వెంటనే మైదానం వీడాడు. అయితే, అతడి గాయం పరిస్థితిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. విరాట్ కోహ్లీకిదే చివరి మ్యాచ్ అంటూ సోషల్ మీడియాలో తెగ చర్చ సాగుతోంది. అయితే, అతడి ఫిట్‌నెస్‌ను చూశాక మాత్రం ఆ మాటలు సరైనవి కావంటూ కొట్టి పడేయాల్సిందే. ఎందుకంటే మైదానంలో చాలా చురుగ్గా కనిపించిన అతడు.. అద్భుతమైన క్యాచ్‌నూ అందుకొన్నాడు. ఇక మరో సీనియర్ రోహిత్ శర్మ కూడా గతానికి భిన్నంగా ఫీల్డింగ్‌లో మెరుపులు మెరిపించడం విశేషం.

## అప్పుడు శరీరం రాయిలా అనిపించింది: తిలక్ వర్మ

ముంబయి: తాను ఓ ప్రమాదకర అనారోగ్య సమస్య నుంచి బయటపడ్డానని భారత స్టార్ క్రికెటర్ తిలక్ వర్మ చెప్పాడు. తాజాగా ఓ టీవీ కార్యక్రమంలో అతడీ విషయాన్ని వెల్లడించాడు. "ఇంతకుముందు ఈ విషయాన్ని ఎవరితోనూ పంచుకోలేదు. నా తొలి ఐపీఎల్ సీజన్ తర్వాత తీవ్రమైన అనారోగ్య సమస్య ఎదుర్కొన్నా. రాబ్డోమియోలిసిస్ అనే రుగ్మత కారణంగా శరీరంలో నరాలు బిగుసుకుపోతున్నట్లు అనిపించేది. నెట్స్‌లో తీవ్రంగా శ్రమించడం, జిమ్‌లో కష్టపడడం, శరీరానికి విశ్రాంతి ఇవ్వకపోవడంతో ఈ సమస్య తలెత్తింది. 2022లో భారత్-ఎ తరఫున బంగ్లాదేశ్‌పై ఆడినప్పుడు అది



బయటపడింది. ఆ మ్యాచ్‌లో సెంచరీకి చేరువయ్యా. కానీ ఉన్నట్టుండి వేళ్లు పని చేయడం మానేశాయి. కళ్లలోంచి నీళ్లు వస్తున్నాయి. శరీరం రాయిలా అనిపించింది. వెంటనే రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగా. వేళ్లు గట్టిగా అయిపోవడంతో గ్లోవ్స్‌ను కట్ చేసి తీయాల్సి వచ్చింది. నా పరిస్థితి తెలుసుకున్న ముంబయి ఇండియన్స్ యజమాని ఆకాశ్ అంబాని.. అప్పటి బీసీసీఐ కార్యదర్శి జైషాతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేందుకు సాయం చేశారు. కొన్ని గంటలు ఆలస్యం చేసి ఉంటే ప్రాణాలకు ప్రమాదం ఏర్పడేది అని వైద్యులు అన్నారు. వైద్యం చేస్తున్నప్పుడు శరీరంలోకి సూది గుచ్చితే విరిగిపోయింది" అని తిలక్ గుర్తు చేసుకున్నాడు. తాజాగా పాకిస్థాన్‌తో ఆసియాకప్ ఫైనల్లో తిలక్ అద్భుత ఇన్నింగ్స్‌తో భారత్ విజేతగా నిలిచింది.

## భారత్ వల్లే క్రికెట్‌కు ఇంత ఆదరణ..: ఆసీస్ మాజీ పేసర్ బ్రెట్ లీ

క్రికెట్‌ను ఇష్టపడే అభిమానుల సంఖ్య విపరీతంగా పెరిగింది. దానిని ఆదాయ వనరుగా భారీ స్థాయిలో తీర్చిదిద్దడం వెనుక టీమ్ఇండియాదే కీలక పాత్ర. ఈ మాట అన్నది మరెవరో కాదు ఆస్ట్రేలియాకు చెందిన మాజీ పేసర్ బ్రెట్‌లీ. భారత్ క్రికెట్ వాణిజ్య కేంద్రంగా మారడమే కాకుండా, ఆట పట్ల అసమానమైన అంకితభావంతో ఆ హోదాను సంపాదించుకుందని తెలిపాడు. ఓ క్రీడా ఛానల్‌తో బ్రెట్ లీ మాట్లాడాడు. తన వాదనకు బలం చేకూరేలా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. భారత్‌తో పోలిస్తే ఆస్ట్రేలియాలో పరిమితులు ఉంటాయని వెల్లడించాడు.

"ఆస్ట్రేలియాలో ఎంత ప్రచారం చేసినా భారీ స్థాయిలో క్రికెట్‌కు అభిమానులు ఉండరు. అదే విదేశాల్లో (వారికి) అయితే ఫర్వాలేదు. ఇక భారత్‌లో అయితే ఆ సంఖ్య కోట్లలో ఉంటుంది. 150 కోట్ల మంది భారతీయుల్లో నేను ఓ పది మందిని కలిసి ఉంటానేమో క్రికెట్ ఇష్టపడని వ్యక్తులను. ఇప్పుడు టీ20లను వీక్షించే వారి సంఖ్య కూడా బాగా పెరిగింది. తల్లిదండ్రుల ధోరణి కాస్త నెమ్మదిగా ఉంటే.. చిన్నారులు మాత్రం త్వరగా విషయాలు జరిగిపోవాలని కోరుకుంటున్నారు. అందుకే, టీ20 ఫార్మాట్‌కు ఆదరణ పెరిగింది. బ్రెజిల్ వంటి దేశాల్లో ఫుట్‌బాల్ ఆటకు ముగింపు పలికే రోజు వస్తుందేమో కానీ.. భారత్‌లో క్రికెట్‌కు ఆ పరిస్థితి ఎప్పటికీ రాదు. భారతీయుల వల్లే క్రికెట్ నడుస్తోంది. అక్కడి అభిమానులకు ఉన్న అంకితభావంతోనే ఇది సాధ్యమైంది. ఆటపట్ల మక్కువతోనే భారత్ కేంద్రంగా మారింది" అని బ్రెట్‌లీ వ్యాఖ్యానించాడు.





# చక్కని ఆరోగ్యం

## కడుపుబ్బరం.. తగ్గాలంటే..!



కొన్ని రకాల పదార్థాలు తీసుకున్న ప్పుడు కడుపుబ్బరంగా అనిపిస్తుంది. చాలా అసౌకర్యంగా ఉంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నప్పుడు, కొన్నిసార్లు నెలసరి సమయంలో కూడా ఇలా అనిపించడం సహజం. అయితే కొన్ని జాగ్రత్తలు పాటించడం ద్వారా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందచ్చుంటున్నారు నిపుణులు. తక్కువ ఆహారం ఎక్కువసార్లు తినడం వల్ల కడుపుబ్బరం రాకుండా జాగ్రత్తపడచ్చుంటున్నారు నిపుణులు. శరీరంలో సోడియం స్థాయులు పెరిగినా, డీహైడ్రేషన్‌కి గురైనా, టీ-కాఫీలు ఎక్కువగా తాగినా కడుపుబ్బరం బారిన పడే అవకాశాలెక్కువట. కాబట్టి తగినన్ని నీళ్లు తాగడం (గోరువెచ్చటి నీళ్లైతే మరీ మంచిది), వంటకాల్లో ఉప్పు తగ్గించడం మంచిదంటున్నారు నిపుణులు. కొన్ని రకాల శీతల పానీయాలు తాగినప్పుడు కూడా కడుపు ఉబ్బరానికి గురవుతుంది. కాబట్టి వీటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. ఒకవేళ తాగాలనిపిస్తే మితంగా తీసుకోవాలంటున్నారు. కొంతమంది పాస్తా, వైట్ బ్రెడ్ వంటివి తీసుకున్నప్పుడు కూడా కడుపుబ్బరానికి గురవుతుంటారు. కాబట్టి ఈ పదార్థాల్ని మితంగా తీసుకోవడం మంచిది. స్మూతీస్, పండ్ల రసాలు తాగేటప్పుడు స్ట్రా ఉపయోగించకుండా.. నేరుగా గ్లాస్‌తోనే తాగడం మంచిదంటున్నారు నిపుణులు. తద్వారా గాలి కడుపులోకి చేరదు.. ఫలితంగా ఉబ్బరం రాకుండా జాగ్రత్త పడచ్చుంటున్నారు. కడుపుబ్బరం నుంచి ఉపశమనం పొందడానికి ఈ చిట్కాలు కొంతవరకు ఉపయోగిస్తాయి. అయితే ఈ సమస్య ఎప్పుడో ఒకసారి కాకుండా పదే పదే తలెత్తితే మాత్రం అశ్రద్ధ చేయకుండా డాక్టర్‌ని సంప్రదించడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. తద్వారా ఇతర అనారోగ్యాల బారిన పడే ప్రమాదం తప్పుతుందంటున్నారు.

## అప్పుడు... టీ, కాఫీ వద్దు!

వారంలో ఒకసారో... కొన్ని పండుగల సమయాల్లోనో ఉపవాసాలు ఉండటం చాలామంది మహిళలకు అలవాటే. అలాగని పనులేం తప్పవు కదా! శక్తిని కోల్పోకుండా ఉండటానికీ, ఆకలిని దూరంగా ఉంచడానికీ వాళ్లకి ఆ సమయంలో కనిపించేది టీ, కాఫీలే! అందుకని ఎక్కువసార్లు, పెద్ద మొత్తంలో తాగుతుంటారు. మీరూ అదే బాపతా? వద్దంటారు నిపుణులు.

కడుపులో ఏముండదు. దీంతో నీళ్లు పెద్దగా తాగాలనిపించదు. టీ, కాఫీ రుచిగానూ తోస్తాయి, తక్షణ శక్తినీ ఇస్తాయని తాగుతారు. కానీ వీటిల్లోని కెఫీన్... డీహైడ్రేషన్‌కి కారణం కాగలదు. శక్తినీ హరిస్తుంది. అంతేకాదు ఖాళీ కడుపుతో వీటిని తాగడం వల్ల పొట్టలో యాసిడ్ల స్థాయులు పెరుగుతాయి. దీంతో కడుపుబ్బరం, మంట, గ్యాస్ వంటి ఇబ్బందులొస్తాయి.



నీరసం పోయి కాస్త హుషారు వస్తుందనీ తాగుతుంటారు చాలామంది. ఇది నిజమే. కెఫీన్ మెదడుని ఉత్తేజితం చేస్తుంది. కానీ ఉపవాస వేళ ఆహారానికి దూరంగా ఉంటాం కదా! అంటే కెఫీన్‌ని శోషించుకునేవేమీ కడుపులో ఉండవు. దీంతో ఇది నీరసపడేలా చేయడమే కాదు, తెలియని భయం, ఆందోళనలకీ లోను చేస్తుంది. అందుకే వీలైనంతవరకూ దూరంగా ఉండండి. లేదూ లేకుండా ఉండలేమంటారా? కొద్దిగానే తీసుకోండి. వీలుంటే కెఫీన్ లేని హెర్బల్ టీలను ఎంచుకుంటే ఇంకా మంచిది. మీకూ ఉత్సాహం, కడుపుకీ హాయి.

## ఉప్పు.. ఎక్కువగా తీసుకుంటున్నారా?

'ఉప్పు లేని కూర రుచించదు' అన్నట్లు కొన్ని వంటకాలకు ఉప్పు తగలాల్సిందే. కానీ ఉప్పు మితిమీరితే మాత్రం ఆరోగ్యానికి ముప్పు తప్పదంటు న్నారు వైద్య నిపుణులు. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తపోటుతో పాటు గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వస్తాయి. మరి మోతాదుకు మించి ఉప్పు తీసు కుంటున్నారని ఎలా తెలుస్తుంది? అంటే.. కొన్ని శారీరక మార్పుల వల్ల ఆ విషయాన్ని సులభంగా గ్రహించచ్చుంటున్నారు. మధుమేహం సమస్య లేనప్పటికీ తరచూ మూత్ర విసర్జనకు వెళ్తున్నట్లయితే.. మోతాదుకు మించి ఉప్పు తీసుకుంటున్నారేమో చెక్ చేసుకోవాలి అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా అర్ధరాత్రి వేళల్లో యూరిన్‌కి వెళుతుంటే మాత్రం ఆహారంలో ఉప్పు వాడకంపై నియంత్రణ పాటిం చాల్సిందే అంటున్నారు. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం స్థాయులు పెరిగిపోతాయి. ఫలితంగా శరీరంలో నీటి స్థాయుల సమతుల్యతపై ప్రతికూల ప్రభావం పడుతుంది. తద్వారా ఎక్కువ దాహం వేస్తుంది. అదీ కాక ఉప్పు అధికంగా తీసుకోవడం వల్ల తరచుగా మూత్ర విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది.. శరీరంలో నీటి స్థాయులు తగ్గి దాహం వేయడానికి ఇదీ ఓ కారణమే అంటున్నారు నిపుణులు. శరీర భాగాల్లో వాపు రావడమనేది సాధారణంగా హైబీపీ బాధితుల్లో ఎక్కువగా కనిపిస్తుంది. అలాగే ఉప్పు అధికంగా తీసుకునే వారి శరీరంలో అక్కడక్కడా వాపు రావడం గమనించచ్చు. ముఖ్యంగా పాదాల్లో నీటి నిల్వ పెరిగిపోయి ఉబ్బుతాయి. ఆహారంలో ఉప్పు తగ్గిస్తే ఇలాంటి సమస్యల నుంచి క్రమంగా బయటపడచ్చుంటున్నారు నిపుణులు. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే నాలుకపై ఉండే రుచి మొగ్గలపై ప్రభావం చూపిస్తుందట. ఫలితంగా ఏది తిన్నా నోటికి అంతగా నచ్చవట. అలాంటివారు ఉప్పు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాల పైనే ఎక్కువగా ఆసక్తి చూపుతారని చెబుతున్నారు నిపుణులు. మోతాదుకు మించి ఉప్పును తీసుకోవడం వల్ల శరీరంలో సోడియం స్థాయులు పెరిగిపోతాయి. ఇది క్యాల్షియం స్థాయుల పైనా ప్రతికూల ప్రభావం చూపుతుందట! దీంతో ఎముకలు బలహీనమవుతాయి. ఫలితంగా తిమ్మిర్లు, నొప్పులు ఎక్కువగా వేధిస్తాయంటున్నారు నిపుణులు. తీసుకునే ఆహారంలో భాగంగా ఉప్పును తగ్గించుకోవాలంటే ఈ చిన్న చిన్న చిట్కాలు పాటించడం ఉత్తమం అంటున్నారు నిపుణులు. మాంసం వంటివి కొనుగోలు చేసేటప్పుడు ప్యాక్ చేసిన వాటికంటే తాజాగా కట్ చేసిన వాటినే ఎంచుకోవడం ఉత్తమం. ఎందుకంటే ప్యాక్ చేసిన వాటిలో పాడవకుండా ఉండేందుకు ఎక్కువ ఉప్పును కలుపుతుంటారు. బయట సూపర్ మార్కెట్లో మనం ఏ పదార్థం కొన్నా.. అందులో సోడియం స్థాయులు ఎంత మేర ఉన్నాయో ఫుడ్ లేబుల్ చూసి తెలుసుకోవచ్చు. కొన్ని రకాల మసాలాలు/ సీజనింగ్స్‌ని ఎంచుకునే క్రమంలో సోడియం లేనివి సెలక్ట్ చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. బయట రెస్టారెంట్లలో భోజనం చేసినా, ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేసుకున్నా.. ఉప్పు తక్కువగా వాడే పదార్థాలకే ప్రాధాన్యమివ్వాలి. అంతగా కావాలనుకుంటే.. తమ కోసం తయారుచేసే పదార్థాల్లో ఉప్పు తగ్గించమని కూడా చెప్పచ్చు. సాసుల్లో కూడా సోడియం స్థాయులు అమితంగానే ఉంటాయి. కాబట్టి వాటిని పూర్తిగా దూరం పెట్టడం మంచిది. కావాలంటే వాటికి బదులుగా.. బ్రెడ్‌పై పీనట్ బటర్ రాసుకోవడం వంటి ప్రత్యామ్నాయ మార్గాల్ని ఎంచుకోవచ్చు.



## గ్రీన్స్ తాగుతున్నారా!

ఈ మధ్య ఎవరిని చూడండి... విటమిన్లు లేదా మైక్రో న్యూట్రి యంట్స్ లోపంతోనే బాధపడు తున్నారు. మహిళలు, పిల్లల్లో ఈ సమస్య మరీ ఎక్కువ. అందుకే ఆహారం ద్వారా అన్నీ తీసుకోలేక పొడుల రూపంలో వీటిని తీసుకోవడం ప్రారంభించారు. పాలకూర, బ్రకోలి, స్పిరులీనా, గోధుమ గడ్డి, తులసి, మునగ, అకై బెర్రీ... ఇలా రకరకాల ఆకుకూరలు, కూరగాయలు, ఔషధ మొక్కలు, పండ్లకు సంబంధించిన అన్ని రకాల పొడులూ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఇవి నిజంగా మంచివేనా... ఆకుకూరలు లేదా కచ్చితంగా కాదు... పొడుల రూపంలో తీసుకున్నవేమైనా కూడా ఆహారంలో భాగంగా తీసుకునే కూరగాయలు, పండ్ల స్థానాన్ని భర్తీ చేయలేవు. కాకపోతే విటమిన్లూ ఖనిజాల లోపాన్ని కొంతవరకూ తగ్గిస్తాయి. అంటే, సప్లిమెంట్స్‌లానే పనిచేస్తాయి. గ్రీన్స్‌ను ఎండబెట్టి పొడి చేయడం వల్ల వాటిల్లో సహజ పోషకాలు ముఖ్యంగా పీచు లోపిస్తుంది. పొట్టను ఆరోగ్యంగా ఉంచడంలో ఇదే కీలకం. అందుకే వీలైనంతవరకూ కూరగాయలు, పండ్లు వంటివి ఆహారంలో భాగంగా రోజుకు ఐదుసార్లు కొంచెంకొంచెంగా తినమని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ పేర్కొంటోంది. ఇవి పుష్కలంగా తినేవాళ్లకి పొడి రూపంలో గ్రీన్స్ తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఆహారంలో అన్నీ తింటున్నా విటమిన్ల లోపం కనిపిస్తుంటే ఈ పౌడర్డ్ గ్రీన్స్‌ని తీసుకోవచ్చు. కొన్ని రకాల వెజ్జీ లేదా పండ్లకు సంబంధించిన పొడుల్లో ప్రోబయాటిక్స్, ప్రిబయాటిక్స్‌గా పనిచేసే పదార్థాలనీ జోడిస్తున్నారు. దాంతో ఇవి పొట్ట ఆరోగ్యానికి మేలు చేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థని పెంచి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా బీపీ తగ్గడానికి తోడ్పడతాయి. పైగా వీటిని ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు. కాబట్టి ఆఫీస్ డెస్క్‌లో పెట్టుకుని మధ్యాహ్న సమయంలో అలసటగా అనిపించినప్పుడు కాఫీ, టీలకు బదులుగా కాస్త పొడిని నీళ్లలో కలిపి తీసుకోవచ్చు. ఏదేమైనా ఇవి అదనపు పోషకాలు మాత్రమే. అయితే ఒక్కటి... కొన్ని రకాల కూరగాయల్లో దొరకని విటమిన్లనూ ఖనిజాలనూ కూడా వీటికి జోడిస్తున్నారు. కాబట్టి మీరు ఏదైనా విటమిన్ లోపంతో బాధపడుతుంటే ఆయా ఉత్పత్తుల్ని ఈ రూపంలో తీసుకోవచ్చు. కానీ తీసుకునేటప్పుడు వైద్యుల సలహా తప్పనిసరి.



## అందుకే 'గుడ్డు' కావాలట..!




ఇతర అల్పాహారాల్లో లభించని పోషకాలు కోడిగుడ్డులో ఉంటాయి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలు.. ఇవన్నీ ఇందులో పుష్కలంగా లభిస్తాయి. 'ప్రపంచ గుడ్డు దినోత్సవం' నేపథ్యంలో దీనివల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకోవడం సందర్భోచితం.

పిల్లలకు అందించే ఆహారంలో కోడిగుడ్డు తప్పనిసరిగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో ఉండే విటమిన్ ఎబీ ల్యూటిన్, జియాక్సాంథిన్.. లాంటి యాంటీఆక్సిడెంట్లు కంటి సంబంధిత సమస్యలు రాకుండా కాపాడడంతో పాటు రేచీకటి నుంచి విముక్తి కలిగిస్తాయని చెబుతున్నారు. జీవక్రియలు సక్రమంగా సాగడంతో పాటు ఆరోగ్యంగా ఉండడానికి కోడిగుడ్డులోని ప్రొటీన్లు తోడ్పడతాయట. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ప్రొటీన్లు, ఖనిజాలు ఉండే కోడిగుడ్డు.. ఎముకలు, కండరాలు.. దృఢంగా తయారు కావడానికి తోడ్పడుతుందంటున్నారు నిపుణులు. శరీరం, గుండె ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా - 3 ఫ్యాటీ ఆమ్లాలు గుడ్డులో ఉంటాయట.

ఉదయం పూట ఇతర అల్పాహారానికి బదులు గుడ్డు తీసుకునే వారు బరువు తగ్గుతారని ఓ అధ్యయనంలో వెల్లడైంది. శరీరానికి ఎండ తగలకపోవటం, సరైన పోషకాహారం తీసుకోకపోవటం వల్ల ప్రస్తుతం చాలామంది విటమిన్ డి లోపంతో బాధపడుతున్నారు. దీంతో అనేక సమస్యలు పొంచి ఉంటున్నాయి. అందువల్ల విటమిన్ డి ఎక్కువగా ఉండే గుడ్డును ఆహారంలో చేర్చుకోవటం మంచిదంటున్నారు నిపుణులు. ప్రొటీన్లతో నిండిన గుడ్డులో మనకు అవసరమైన అన్ని రకాల అమైనో ఆమ్లాలు ఉంటాయి. శారీరక శ్రమ అధికంగా చేసినప్పుడు తిరిగి శక్తిని పుంజుకోవటానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని చెబుతున్నారు నిపుణులు.

## మహిళలకు అమృతం... సీతాఫలం!

మామిడిపండ్ల కోసం వేసవి ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎదురు చూసేవారే కాదు.. శీతకాలంలో వచ్చే సీతాఫలాల కోసం వేయికళ్లతో వేచి ఉండేవారూ ఎక్కువే. ఇవి రుచిలోనే కాదు... ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయి. మరి అవేంటో తెలుసుకుందామా! సీతాఫలాల్లోని విటమిన్ సి, ఫోలేట్‌లు రోగనిరోధక వ్యవస్థను బలంగా ఉంచుతాయి. ఇందులోని ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణప్రక్రియ సరిగా జరిగేలా చేస్తుంది. అంతేకాదు, ఇది తీపి తినాలనే కోరికను తగ్గించి బరువుతో పాటు పీసీఓఎస్ సమస్యనీ అదుపులో ఉంచుతుంది.



ఈ ఫలంలో పుష్కలంగా లభించే బి6... సెరటోనిన్, డోపమైన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్పత్తి చేయడానికి సాయపడుతుంది. మానసిక ఆందోళనల్ని నియంత్రిస్తుంది. మహిళలకు వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో బలం తగ్గుతుంది. అవి దృఢంగా ఉండాలంటే ఎముక సాంద్రతను కాపాడుకోవాలి. ఇందుకోసం సీతాఫలం తింటే సరి. వీటిల్లోని కాల్షియం, మెగ్నీషియం ఆ పనిచేస్తాయి. గర్భధారణ సమయంలోనే కాదు, ప్రసవానంతరం కూడా తగిన శక్తిని అందించేందుకు సీతాఫలం తింటే మంచిది. దీనిలో ఇనుము, కాల్షియం వంటివి త్వరగా కోలుకునేలా చేస్తాయి. ప్రసవానంతర వాపుల్ని తగ్గిస్తాయి.



# సినిమా



# సయ్యారే... సరికొత్త లోకంలోకి!



"ప్రేమంటే మాటల్లో చెప్పేది కాదు, చేతల్లో చూపించడం అని నిరూపిస్తా. నిశ్శబ్దంలో గట్టిగా ప్రేమిస్తా" అంటున్నాడు రోషన్ కనకాల. ఆ కథేమిటో తెలియాలంటే ఆయన కథానాయకుడిగా నటించిన 'మోగ్లీ' చూడాల్సిందే. సందీప్‌రాజ్ దర్శకత్వంలో టి.జి.విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. సాక్షి మడోల్కర్ కథానాయిక. డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని సయ్యారే... అంటూ సాగే పాటని విడుదల చేశారు. చంద్రబోస్ సాహిత్యం అందించిన ఈ పాటకి, కాలభైరవ స్వరాలు సమకూర్చారు. ఆయనే ఐశ్వర్య ధరూరితో కలిసి ఆలపించారు. పాట విడుదల వేడుకకి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణి మాట్లాడుతూ "కాలభైరవ మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని తండ్రిగా నాకు ఎప్పుడూ ఉంటుంది. కానీ ఈ వేడుకకి మాత్రం సుమ కనకాలతో ఉన్న ఆత్మీయ అనుబంధంతో రోషన్‌ని ప్రోత్సహించేందుకు వచ్చా. సయ్యారే... పాట చాలా బాగుంది. 'కలర్ ఫోటో' తర్వాత వచ్చిన అతి పెద్ద నిశ్శబ్దాన్ని శబ్దంగా మార్చబోతున్న దర్శకుడు సందీప్‌కు శుభాకాంక్షలు" అన్నారు. రోషన్ కనకాల మాట్లాడుతూ "సందీప్ - కాలభైరవ కలయికలో ఐదేళ్ల తర్వాత వస్తున్న చిత్రమిది. ఆ కసి ఈ పాటలో కనిపిస్తుంది. చంద్రబోస్ తన సాహిత్యంతో సినిమాకి, పాటకి ప్రాణం పోశారు" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "కడుపుబ్బా నవ్వుకునే కామెడీ, కంటతడి పెట్టించే భావోద్వేగాలు, మనసుల్ని హత్తుకునే ప్రేమకథతోపాటు, యాక్షన్... ఇలా అన్ని అంశాలూ ఉంటాయి" అన్నారు. ఈ కార్యక్రమంలో టి.జి.విశ్వ ప్రసాద్, కృతిప్రసాద్, కాలభైరవ, సాక్షి, హర్ష చెముడు తదితరులు పాల్గొన్నారు.

# రోజులు బ్రేక్ తీసుకోకుండా షూటింగ్



'జటాధర'.. మూడు సుధీర్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వంలో రూపొందుతోంది. హిందీ, తెలుగు భాషల్లో నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని గురించి నిర్మాత శివిన్ నారంగ్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "జటాధర' విడుదలయ్యాక క్లైమాక్స్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. దీనికోసం మూవీ టీమ్ మొత్తం ఎంతో కష్టపడింది. సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా (%ూశీఋఎంప్త్రఱ ూఱఅష్ట్రు%) నిరంతరం సెట్‌లో ఉంటూ శ్రమించారు. వాళ్ల కష్టాన్ని అంకితభావం అనడం కంటే భక్తి అనాలని ఉంది. మూడు రోజులు బ్రేక్ తీసుకోకుండా నిరంతరం దీని చిత్రీకరణ జరిగింది. ఈ క్లైమాక్స్‌ను చిత్రీకరించడం ఎంతో సవాలుగా అనిపించింది. అదే సినిమాకు హైలైట్. రెండు శక్తిమంతమైన శక్తులు ఢీకొంటే ఎలా ఉంటుందో తెరపై చూస్తారు. ఇప్పటివరకూ ఏ సినిమాకు కూడా ఇలాంటి క్లైమాక్స్ లేదు" అని నిర్మాత శివిన్ నారంగ్ తెలిపారు. వీకెండ్ వినోదం.. ఓటీటీలో అదరగొట్టే థ్రిల్లర్స్/వెబ్ సిరీస్‌లివే! ఈ సినిమా గురించి సుధీర్‌బాబు ఇటీవల మాట్లాడుతూ.. "ఈ చిత్రంలోకి అడుగుపెట్టడం నాకు ఓ సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. మర్చిపోలేని అనుభవమిది. శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతిని పొందుతారు. విజువల్‌గా, ఎమోషనల్‌గా అద్భుతంగా ఉంటుంది" అన్నారు.

# 'మహావతార్' ఆగిపోలేదు

బాలీవుడ్ నటుడు దర్శకనిర్మాత అమర్ కౌశిక్ తెరకెక్కించిన 'స్త్రీ 2' భారీ విజయం తర్వాత విక్కీ కౌశల్ హీరోగా 'మహావతార్' చిత్రం తెరకెక్కిస్తున్నారు. ఇప్పటివరకూ తాను దర్శకత్వం వహించిన చిత్రాల కంటే రాబోయే ఈ సినిమా ఎంతో ప్రత్యేకమని చెప్పారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ సినిమా ఆగిపోయిందని వస్తోన్న వార్తలపై స్పందించారు. దాని గురించి మాట్లాడుతూ..

ఇది నాకు చాలా ప్రత్యేకమైన ప్రాజెక్ట్. నేను అరుణాచల్ ప్రదేశ్‌లోని స్కూల్‌లో ఉన్నప్పుడు పరశురామ్ కుండ్ మాకు దగ్గరలో ఉండేది. నేను మా అమ్మని తరచూ పరశు రాముడు ఎవరని అడిగేవాణ్ని. కానీ ఆయన గురించి పెద్దగా మాట్లాడకూడదని, అతను చాలా కోపంగా ఉంటాడని మాత్రమే నాకు చెప్పేవారు. అందుకే ఆ పాత్ర నన్ను బాగా ఆకర్షించింది. దీనిపై నేను ఎప్పుడైనా సినిమా తీయగలనా? అని ఆలోచిస్తూనే ఉన్నాను. ఇప్పుడు నేను వీఎఫ్ఎక్స్‌ని ఉపయోగించడంలోమంచి పట్టు సాధించాను. అది నాకు ఈ సినిమా ప్రారంభించడానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.



"దాదాపు ఆరునెలలుగా ఈ సినిమా సెట్, ఆయుధాల తయారీ, ప్రతి పాత్ర ఎలా డిజైన్ చేయాలా అనే స్క్రిప్ట్ పనులపై సన్నాహాలు జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ మాకు ఇంకా ఎక్కువ సమయం కావాలి. ఈలోపు విక్కీ తన ఇతర చిత్రాలను పూర్తి చేస్తాడు. వచ్చే ఏడాది ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభిస్తాము.


# వెంకటేశ్- త్రివిక్రమ్ కాంబో మూవీ.. హీరోయిన్ ఫిక్స్..

వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా కన్నడ బ్యూటీ శ్రీనిధి శెట్టి ఎంపికైంది. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ వివరాలను ప్రకటించింది నిర్మాణ సంస్థ హారికా అండ్ హాసిని క్రియేషన్స్. చిత్ర బృందంలోకి ఆమెను స్వాగతిస్తూ స్పెషల్ పోస్టర్ విడుదల చేసింది. 'కేజీయఫ్' చిత్రాలతో ఆకట్టుకున్న శ్రీనిధి.. నేరుగా ఇప్పటికే తెలుగులో నటించిన సంగతి తెలిసిందే. నాని 'హిట్ 3', సిద్ధు జొన్నలగడ్డ 'తెలుసు కదా' సినిమాల్లో ఆమె సందడి చేసింది. రవితేజ కామెంట్.. 'వార్ 2' ఫలితంపై నాగవంశీ రియాక్షన్ ఇదీ వెంకటేశ్ నటించిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' తదితర చిత్రాలకు రచయితగా పని చేసిన త్రివిక్రమ్.. ఆయనతో తెరకెక్కిస్తున్న తొలి సినిమా ఇదే. ఈ కాంబినేషన్‌లో మూవీని ప్రకటించినప్పటి నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. వెంకటేశ్ హీరోగా రూపొందుతున్న ఈ 77వ చిత్రం టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.



# ఇతను శర్వానందేనా..! ఇలా మారిపోయాడేంటి..?

కథ, అందులోని పాత్ర కోసం తమని తాము మార్చుకునే నటీనటులను మనం చూస్తూనే ఉంటాం. ఇప్పుడు ఈ కోవలోకి శర్వానంద్ కూడా వచ్చి చేరారు. వైవిధ్యమైన చిత్రాలతో పాటు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రల్లో మెప్పిస్తుంటారాయన. ముఖ్యంగా యువత, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే చిత్రాలను



అందిస్తుంటారు. వాటికి భిన్నంగా ఈసారి ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తున్నారు. అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో శర్వా నటిస్తున్న తాజా చిత్రం 'బైకర్'. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. ఇటీవల దీపావళి పండగ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. అందులో టైటిల్‌కి తగ్గట్లే స్పోర్ట్స్ బైక్‌తో రేస్ ట్రాక్‌పై దూసుకెళ్తున్న బైకర్‌లా శర్వా కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ఈ క్రమంలో శర్వా షర్ట్‌లెస్ ఫొటోలను సోషల్‌మీడియాలో పంచుకుని ఒక్కసారి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయ్యారు. ఇప్పటివరకూ ఎప్పుడూ కనిపించని విధంగా సన్నగా దర్శనమిచ్చారు. ఆయన ఫొటోలను చూసి అటు అభిమానులు, ఇటు ప్రేక్షకులు ఆశ్చర్యపోతున్నారు. నిజమైన రేసర్‌గా కనిపించేందుకు ఆయన బరువు తగ్గినట్లు తెలుస్తోంది. ఇందుకోసం కొన్ని నెలల పాటు వర్కవుట్స్, కఠినమైన ఆహార నియమాలు పాటించారట. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఆ సినిమాలో చిరు అలా చేయలేకపోయారు.. అందుకే చరణ్‌తో చేయించా! ఇక 'బైకర్'లో శర్వాకు జోడీగా మాళవిక నాయర్ నటిస్తోంది. బ్రహ్మాజీ, అతుల్ కుల్‌కర్ణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'ఇది 1990, 2000ల బ్యాక్‌డ్రాప్‌లో సాగే కథతో రూపొందుతోంది. రేసింగ్, కలలు, ఫ్యామిలీ ఎమోషన్స్‌తో నిండి ఉంటుంది' అని చిత్ర వర్గాలు తెలిపాయి. బైక్ రేసింగ్‌లు, స్టంట్స్ హాలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లో దర్శనమిస్తాయి. మరి వాటితో పాటు శర్వా తనదైన ఎమోషన్స్‌తో మెప్పించేందుకు సిద్ధమవడం గమనార్హం.

# 13 ఏళ్ల నుంచి ఆలోచిస్తున్నా: దర్శకుడు రాహుల్ రవీంద్రన్

రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్'. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. "చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను" అని చెప్పారు. "రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చింది" అని రాహుల్ రవీంద్రన్ అన్నారు. వారి అహంకారం ముందు మౌనంగా ఉండటమే మేలు: జాన్వీ కపూర్ "దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. క్లైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం" అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.



# కోనాపురం గ్రామంలో సైబర్ క్రైమ్, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు

## ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కర చారి




చెన్నరావుపేట,అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, కార్యదర్శి ప్రమీల, సీసీ బాబు, హెచ్ఎం రవీందర్ పాల్గొన్నారు. వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో శనివారం శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్ అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులు చాలా జాగ్రత్తగ, అప్రమత్తంగా ఉండాలని, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి బారిమొత్తంలో డబ్బులు నష్టపోతున్నారని, కావున ప్రతి ఒక్కరూ సైబర్ నేరలపై అవగాహన పొంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ: గ్రామాలలో యువకులతో పాటు సెల్ ఫోన్ వాడే ప్రతి ఒక్కరు పలు సందర్భాల్లో వాళ్లకు తెలియకుండానే తెలియని వ్యక్తులకు వ్యక్తిగత విషయాలు పంపిస్తున్నారని, వాట్సాప్ లో వచ్చే లింకులను నొక్కడం ద్వారా ఫోన్ హ్యాక్ కావడం కొన్ని సందర్భాల్లో డబ్బులు సైతం ప్రజలు పోగొట్టుకుంటున్నారని, ఇటీవల కాలంలో గ్రామంలో ఆన్లైన్లో షాపింగ్ పేరుతో ఒకరు డబ్బులు సైతం పోగొట్టుకున్న విషయాన్ని గుర్తు చేసి సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తంగా ఉండాలని కోరారు. హెచ్ఎం రవీందర్ మాట్లాడుతూ: సెల్ ఫోన్ లో బెట్టింగ్ యాప్లు, వీడియో గేమ్లు, ఇతర మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి విద్యార్థులను యువకులను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కజేస్తున్నారనీ కావున తల్లిదండ్రులు సెల్ ఫోన్ కు విద్యార్థులను దూరంగా ఉంచి చదువుపై దృష్టి సాధించేలా సహకరించాలని కోరారు. చైర్మన్ శోభారాణి మాట్లాడుతూ:ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ ల పేరుతో అమాయకమైన ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లక్షల రూపాయలు కాచేస్తున్నారని, కావున ప్రజలు గమనించి ఇలాంటి సందర్భాల్లో మీ సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రికర్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి ఆర్డి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ దూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ యూ. ఎస్. ఎస్. డి, ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స్, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల సి.ఎ.లు హైమ, రమేష్, సుజాత, సంఘాల అధ్యక్షులు పుష్ప, సుజాత, శాంత కుమారి, వ్యవసాయ అధికారి శశి కుమార్, మినీ బ్యాంక్ నిర్వాహకురాలు మమత, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, మధు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంకు ఖాతాదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## -రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



హనుమకొండ, అక్టోబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతోహాహాస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ %ూ% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %దీ% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %ణ% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి %ూ% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి %జ%, క్యాటగిరి %ణ% లలోని ఓటర్లను కేటగిరి %ూ% కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా

## - ఎమ్మెల్యే పాయం



బూర్గంపహాడ్ అక్టోబర్ 25 (వుదయం) భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రమైన బూర్గంపహాడ్ లోని అంబేద్కర్ కాలనీకి చెందిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ 228 బూత్ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం కు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని, కావలసిన సీసీ రోడ్లు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. కిన్నెరసాని రహదారికి నూతన రోడ్డు ఏర్పాటు చేస్తానని, కాలనీలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయనన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ 228 బూత్ కన్వీనర్ అలవాల దుర్గాప్రసాద్, కోకన్వీనర్ నందిపాటి వెంకటేశ్వర్లు, బూత్ ఇంచార్జ్ కేసుపాక రాజేష్, పెరుమాళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మడుపల్లిలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సహకారంతో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటు



మధిర,అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): మధిర మున్సిపాలిటీ మడుపల్లి గ్రామంలో నూతనంగా మంజూరు అయిన 33 బై 11 కేవీ సబ్ స్టేషన్ మూడు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయబోతున్నారు. శనివారం నాడు సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మధిర టౌన్ ఏఈ అనిల్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం



మధిర,అక్టోబర్ 25,(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నాడు విద్యార్థినీ విద్యార్థులు చేత కాలేజీ గ్రౌండ్ లో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బి జైదాస్ ఆధ్వర్యంలో ప్రోగ్రాం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ పిఒబి బి.తౌరియా,ఆర్ లత, ఎస్.కె షహీన్ బేగం,పి కమల,యు కృష్ణ,జి కృష్ణ,వి శుభా రాణి, వి.భాగ్యలక్ష్మి,ఎస్కే జరీనా బేగం,ఆర్ సి హెచ్ సాంబయ్య,బి.సుధారాణి, కె గురవయ్య,టి నాగరాజు,టి దేవదాస్, ఎం.లాలయ్య,కె.కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు



అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా కోదాడ పట్టణంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారీ కవాతు ప్రదర్శన చేపట్టారు. ఖమ్మం క్రాస్ రోడ్ నుంచి రంగా థియేటర్ చౌరస్తా వరకు పలు ప్రాంతాల వరకు పద సంచాలన్ కొనసాగింది. ఈ సందర్భంగా రోడ్డు వెంట ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ప్రజలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశ,దైవభక్తి కలిగి ఉండాలని ఆర్ఎస్ఎస్ భావాలను గ్రామీణ ప్రాంతాల్లోకి సైతం తీసుకువెళ్లాలని అన్నారు.

# ఎస్జీఎఫ్ఐ క్రీడా పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు



పెద్దవంగర, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడా పోటీలకు మండలంలోని కేజీబీవీ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రత్యేకాధికారి గంగారపు స్రవంతి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన జోనల్ స్థాయి ఎస్జీఎఫ్ఐ క్రీడా పోటీల్లో పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఎస్ఓ తెలిపారు. అండర్ 17 కబడ్డీ బాలికల విభాగంలో త్రివేణి, శ్రావణి, ఖోఖో బాలికల విభాగంలో హారిక, వాలీబాల్ బాలికల విభాగంలో చైతన్య, అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో పల్లవి, జీవిత, సాత్విక, వైష్ణవి, ఖోఖో బాలికల విభాగంలో చైతన్య, శృతి, వాలీబాల్ బాలికల విభాగంలో సంకీర్తన, హర్షిత లుహా ఎంపికయ్యారు. వీరు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. జోనల్ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు, పీఈటీ లను ఎస్ఓ, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# నేరెళ్లలో పేకాట స్థావరం పై పోలీసుల ఉక్కుపాదం

## -5 గురి పై కేసు నమోదు

## -1లక్ష 16 వేలు స్వాధీనం



ధర్మపురి అక్టోబర్ 25 ( వుదయం విలేకరి ):మండలంలోని నేరెళ్ల గ్రామంలో పేకాట స్థావరం పై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నేరెళ్ల లో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశా ల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్థావరం పై దాడి చేసి 5 గురు వ్యక్తులను అదుపులో తీసు కొని, వారి వద్ద నుండి1 లక్ష 16 వేల రూపాయల నగదు, 5 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో పేకాట రాయుళ్ల పై నిరంతర నిఘా పెట్టామని ఎవరైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని సీసీఎస్ శ్రీనివాస్ హెచ్చరించారు.

# ఒక వరద గేటు ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నిజాంసాగర్, అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి వరద ప్రవాహం కొనసాగుతూ ఉడడంతో ప్రాజెక్టు ఒక వరద గేటు ఎత్తివేసి నీటిని మాంజీరా లోకి వదిలిపెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎగువ ప్రాంతం నుండి 5760 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు 5వ నెంబర్ గేటు ఎత్తివేసి మంజీరా లోకి 5760 క్యూసెక్కుల వరద నీటిని దిగువన మాజీరా లోకి వదులుతున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం కొనసాగుతుందని, మంజీరా నది ప్రవాహ తీరంలో ప్రజలు, రైతులు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. కాగా నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలకు గాను పూర్తిస్థాయి నీటి సామర్థ్యంతో ప్రాజెక్ట నీటి నిల్వ కొనసాగుతుందన్నారు.



# మేళా భారతదేశం లోనే అరుదైన కార్యక్రమం

## రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట,అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): హుజూర్నగర్ జాబ్ మేళా భారతదేశంలోని అరుదైన కార్యక్రమం రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. 275 కంపెనీలు హుజూర్నగర్లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్రంలోని పేరుపొందిన కంపెనీలు ఈ జాబ్ నేలకు హాజరయ్యాయని ఆయన తెలిపారు. శనివారం హుజూర్నగర్ పట్టణంలో జాబ్ మేళా ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ జాబ్ మేళాకు రావాల్సిందిగా తానే స్వయంగా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడటం జరిగిందని ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని విస్తృత ప్రచారం చేసి అందుకు తగ్గట్లుగా భారీ స్పందన రావడంతో పూర్తిస్థాయి ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో నిరుద్యోగ యువతకు అన్ని పోస్టులు నింపాలని దృఢ సంకల్పంతో ఉన్నారని పబ్లిక్ అండర్ టేకింగ్ స్లో రాష్ట్రవ్యాప్తంగా 24 కాలంలో 75,000 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే ఈ జాబ్ మేళా ద్వారా ప్రైవేట్ రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యపేట జిల్లా కలెక్టర్ తేజస్వి నందలాల్ పవర్ మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సర్వోత్తమ్ రెడ్డి కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్.జి.ఎఫ్ తైక్వాండో లో ఉమ్మడి వరంగల్ విద్యార్థుల ప్రభంజనం!


## - రాష్ట్రస్థాయిలో పతకాల పంట.



వరంగల్, అక్టోబర్25(వుదయం జిల్లా ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన అండర్-19 క్రీడా పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా తైక్వాండో (మార్షల్ ఆర్ట్) విభాగంలో జిల్లా స్థాయి పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ?రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు సెప్టెంబర్ 24, శుక్రవారం రోజున హైదరాబాద్లోని సరూర్ నగర్ స్టేడియంలో అత్యంత ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 11 పతకాలు సాధించి వరంగల్ జిల్లాకు పతకాల పంట పండించారు. పతకాలు సాధించిన క్రీడాకారులు:కె. లావణ్య( గోల్డ్ )జి.కీర్తి జోన్న(గోల్డ్)బి. అక్షయ(గోల్డ్) ఆర్ సిద్దార్థ (గోల్డ్)మామునూరి.ప్రమాజ సంపత్ (సిల్వర్) ఆర్షత్(సిల్వర్) బి.నిఖిల్(సిల్వర్)సాయి భారతి(బ్రాంజ్)అంజలి (బ్రాంజ్)జి.శ్రీ వర్ష (బ్రాంజ్)ఎ. సంతోష్(బ్రాంజ్),ఇందులో రాష్ట్రస్థాయిలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను ఉమ్మడిజిల్లా తైక్వాండో అధ్యక్ష,కార్యదర్శి లు మారజోడు రాం బాబు,గడ్డం వెంకటస్వామి,వరంగల్ జిల్లా కార్యదర్శి ఎడ్ల రాజు మహబుబాద్ అధ్యక్ష,కార్యదర్శులు రమేష్,రాంబాబు అభినందించారు. ఎస్ జి ఎఫ్ హనుమకొండ జిల్లా సెక్రటరీ మాట్లాడుతూ శ్రీధర్, తైక్వాండోలో జిల్లా కీర్తిని జాతీయ స్థాయిలో నిలపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ లు గణేష్,గౌతమ్,కార్తికేయ మామునూరి సంపత్ విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

## -రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



హనుమకొండ, అక్టోబర్ 25(వుదయం జిల్లా ప్రతినిధి) : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతోహాహాస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ %ూ% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %B% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %ణ% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి %ూ% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి %జ%, క్యాటగిరి %ణ% లలోని ఓటర్లను కేటగిరి %ూ% కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి, డి లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్స్ కోసం దేశ వ్యాప్త ఉద్యమం

- వికలాంగుల చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం
- ఎన్.పీ.ఆర్.డీ. జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్
- పెన్షన్ పెంపు కోసం ఉద్యమం చేస్తాం
- ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య




హైదరాబాద్,అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): వికలాంగులకు ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ సాధన కోసం దేశ వ్యాప్త ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్.పీ.ఆర్.డీ) జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధరన్ హేచ్చరించారు. ఎన్.పీ.ఆర్.డీ.కేంద్ర కమిటీ సమావేశాల సందర్బంగా హైదరాబాద్ ఈసీఐఎల్ కమలానగర్ లోని ఎన్.వీ.భాస్కర్ రావు భవన్‌లో వికలాంగుల విద్యా – ఉపాధి, చట్టాల అమలు అనుభవాలు అనే అంశంపై జాతీయ సదస్సు రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన జరిగింది.

ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన మురళీధరన్ మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నిక గురించి మాట్లాడుతున్న నరేంద్ర మోడీ ఒకే పెన్షన్ కోసం ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు.దేశంలో వికలాంగులు అనేక సమస్యలతో సతమాతం అవుతుంటే కేంద్రం ఎందుకు స్పందించడం లేదని అన్నారు.వికలాంగుల పట్ల కొనసాగుతున్న వివక్షత, అనవమానతలను నిర్ములించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో 25 శాతం వికలాంగులకు అదనంగా ఇవ్వలని చట్టంలో ఉంటే ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు వికలాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వాలకు లేదా అని అన్నారు.సుగమ్య భరత అభియాన్ పథకం అమలులో కేంద్రం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ నినాదానికే పరిమితం అవుతుందని అన్నారు.ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థల్లో స్పెషల్ టీచర్స్ లను నియమించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2012 నుండి కేంద్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్డ్ పెన్షన్ కేవలం 300 రూపాయలే ఇస్తుందని అన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం వాటా 5000 లకు పెంచాలని డిమాండ్ చేశారు.ఉద్యోగలాలో 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్నా బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిధుల కోత విదిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేట్ పరం చేసి వికలాంగుల రిజర్వేషన్లను తీసివేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న వికలాంగుల చట్టాలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యన్ని తిప్పికొడుతామణి అన్నారు. ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతులి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా 2023 లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 34 ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్న పెన్షన్ ఎందుకు పెంచడం లేదని అన్నారు. పెన్షన్స్ పెంచకుండా పెన్షన్స్ రద్దు చేసే హక్కు ప్రభుత్వంకు ఎక్కడిదని అన్నారు.స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేందుకు అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్.పీ.ఆర్.డీ.రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టి వరమ్మ మాట్లాడుతూలి ప్రభుత్వ పాఠశాలల్లో స్పెషల్ టీచర్స్ నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అవసరమైన చర్యలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న స్పెషల్ టీచర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వేంకటేష్, ఉపాధ్యక్షులు యశోద, కాషాప్ప,ఉపేందర్ అరిఫా, మధుబాబు సహాయ కార్యదర్శులు రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రమోహన్, ప్రకాష్, దుర్గ, కవిత, భాగ్యలక్ష్మి,బాలయ్య, నర్సిములు, ప్రభుస్వామి, లలిత, షాయిన్ బేగం, రమేష్, మల్లేష్,యాదయ్య, నగేష్,వెంకన్న, రాజు,లక్ష్మి పతి, బంగారయ్యలతో పాటు వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగలా కార్తీక దీపోత్సవం

మొదటి పేజీ తరువాయి భాగం

ఒదలటానికి అవసరమైనచోట తాత్కాలిక వాటర్ పాండ్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. నదీ పరివాహక ప్రాంతాలలోని దేవాలయాలలో నది హారతి నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం సామూహిక కార్తీక దీపోత్సవంలో భాగంగా భక్తుల కొరకై బ్రహ్మశ్రీ నాగఫణిశర్మ, శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గార్లచే ప్రముఖ దేవాలయములలో ప్రవచనాలతో పాటుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నివేదించారు. కాగా, ఎక్కడైతే ఎక్కువ సంఖ్యలో భక్తులు వస్తారో... అక్కడ స్థానికంగా రెవెన్యూ, పోలీసు, ట్రాఫిక్ విభాగాల సాయంతో చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ ఆదేశించారు. మహిళలు, ఇతర భక్తులకు మంచి నీటి వసతి నిర్వహించాలన్నారు. శానిటేషన్ వర్కర్స్ సేవలు వినియోగించుకోని ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం బాగా చేశారని మంత్రి ఎండోమెంటు శాఖ ఉన్నతాధికారులు, ఈవోలకు కితాబు ఇచ్చారు. అయితే, చిన్న చిన్న ఇబ్బందులు జరిగాయని, ఈసారి అవి జరగకుండా చూసుకోవాలన్నారు. గత అనుభవాల ఆధారంగా ముందుకు వెళ్ళాలన్నారు. ఈ దఫా కుంకుమ అర్చన కార్యక్రమం మంచిగా నిర్వహించాలన్నారు. మహిళలకు ఇదొక సెంటిమెంటుంగా ఉంటుందని మంత్రి వివరించారు. అందుకే పసుపు, కుంకుమ నిర్వహణ ప్రతి టెంపుల్?లో నిర్వహించాలన్నారు. తక్కువ టైం ఉన్నందున... అందరూ చాలా అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కువ మంది హాజరు అయ్యేలా... ఎంత ఎక్కువ మంది వచ్చినా ఏర్పాటు సమగ్రంగా ఉండాలని... అందుకు తగిన ప్రచారం చేయాలని సూచన చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి నిర్వహించాలన్నారు. కార్తీక దీపం ఎప్పుడు ముట్టించాలో... కొన్ని సాంప్రదాయాలున్నాయని... వాటి ప్రకారం మందుకు వెళ్ళాలని సూచించారు. దీపాలు ముట్టించడంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి టెంపుల్?లో లైటింగ్? పక్కాగా ఉండాలన్నారు. ప్రవచనాలు చెప్పేటప్పుడు... కూడా ఏర్పాట్లు చూడాలన్నారు. భజనమండలి, సాంప్రదాయ నాట్య మండలి సంఘాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆధ్యాత్మిక కోణంలో ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. టూరిజం డిపార్టుమెంటు సహకారంతో కల్చరల్? కార్యక్రమాలు ఘనంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు కూడా ఏదో ఒక రోజు పాల్గొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. గత కంటే ఇంకా చాలా ఘనంగా చేయాలని సూచించారు. వయనాలు ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వర్తించాలని సూచించారు. శ్లోకాలను చిన్న చిన్న బుక్ లెట్ గా చేసి భక్తులకు ఇవ్వాలని సూచించారు. దేవుడి ముందు కూర్చొని చదవడం... లేదా దైవచింతన చేసేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఏర్పాట్లపై ఈవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా ఇబ్బంది ఉంటే... తమను సంప్రదించాలని మంత్రి సురేఖ సూచించారు. ఏర్పాట్ల సంబంధించిన అంశంలో జోగులాంబ టెంపుల్ ఈవో దీప్తీ చేసిన చర్యలకు మంత్రి సురేఖ ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ హరీష్, అడిషనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో నాగుల చవితి, కార్తిక దీపారాధన పూజలు



నాగర్ కర్నూల్ అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తిక మాసంలో వచ్చే నాగుల చవితి ప్రత్యేక పూజలు శనివారం నాడు భక్తులచే జంట నాగులకు అభిషేక పూజలను నిర్వహించినట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. కార్తీక మాసంలో నాలుగవ రోజు ప్రదోష కాలంలో భక్తులచే సామూహిక దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్థం రవీందర్, గొల్ల రాములు, పుల్లయ్య ,సుజాత, రాజు, యాదమ్మ ,భాగ్యమ్మ,, అరుణ,సోమ ప్రగతి, సుధారాణి, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు,

# విద్యార్థులకు విద్యతోనే బంగారు భవిష్యత్తు

- 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు...
- గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి, ఇతర రిపేర్లకు 25 లక్షల రూపాయలు మంజూరు...
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తాం..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



సిద్దిపేటబీ ,అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి): విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం 200 కోట్ల రూపాయలతో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను నెలకొల్పుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా అర్బన్ మండలంలోని శనివారం మిట్టపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం ను మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించారు. విద్యార్థులతో ముఖాముఖిగా గురుకులంలో కల్పిస్తున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ ప్రకారం రుచికరమైన ఆహారం అందించిన విద్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రత్యక్షంగా పర్యవేక్షించేందుకు విద్యాశాఖను ముఖ్యమంత్రి వద్దనే ఉంచుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా రాష్ట్ర మంత్రిగా గురుకుల విద్యాసంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు అందిస్తున్న విద్యా మరియు భోజన, వసతి వసతులను తెలుసుకోవడానికి వచ్చానని అన్నారు. ఈ గురుకులంలో బట్టలు ఆరవేయడానికి ప్లాట్ ఫామ్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, ఇతర రిపేర్ల కోసం 15 లక్షలు మొత్తం 25 లక్షల రూపాయలు మంజూరు చేస్తానని అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా చేయని విధంగా రాష్ట్రంలో ఒక్కొక్కటి 200 కోట్లతో 25 ఎకరాల సువిశాల స్థలంలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామని అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య భోజన వసతి కల్పిస్తామని అన్నారు. గురుకుల విద్యాలయాల్లో చదివే విద్యార్థులు ఐఐటీ, ఐఐఎం లాంటి గొప్ప విద్యా సంస్థలలో ప్రవేశం పొందుతున్నారని అందుకు గురుకుల విద్యాసంస్థల అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ జిల్లాలో చురుగ్గా పనిచేస్తూ ప్రతిరోజు గురుకులాలు, సంక్షేమ హాస్టల్లను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రభుత్వ లక్ష్యం మేరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా చూస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. విద్యార్థులకు అవసరమైన వసతులపై జిల్లా కలెక్టర్ సమాచారం అందిస్తే వెంటనే అవసరమైన సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు. తరువాత జిల్లా కలెక్టర్ హేమావతి మాట్లాడుతూ జిల్లా లోని అన్ని గురుకులాలను తనిఖీ చేసి విద్యార్థులకు విద్య, భోజన, వసతి పరంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని,




విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే మానసికంగా దూరంగా ఉంటారని శారీరకంగా, మానసికంగా ఎదగాలంటే క్రమశిక్షణ పాటిస్తూ తప్పక వ్యాయామం చేయాలనీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డీవో సదానందం, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల ఆర్ సి ఓ, డిసిఓ నరసింహచారి, విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మాంజలి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు గానుగ లక్ష్యాన్ని చేరుకుంటాం



నిజాంసాగర్ అక్టోబర్ 25 (వుదయం ప్రతినిధి): మండలంలోని మాగి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు గానుగ ఆడించడం లక్ష్యంగా పెట్టు కున్నామని, తాము అనుకున్న లక్ష్యాన్ని అధిగమిస్తామని గాయత్రి షుగర్స్ ప్రెసిడెంట్ శంకర్ అన్నారు. శుక్రవారం చెరుకు వంట క్రషింగ్ కోసం నిజాంసాగర్ మండలంలోని మాగి గాయత్రీ షుగర్ ఫ్యాక్టరీలో శుక్రవారం బాయిలర్ యంత్రాలకు పూజ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ చేసేందుకు లక్ష్యంగా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణు గోపాలరావు, సీఎఫ్ఓ వీపీ.ప్రసాద్, కెన్ జనరల్ మేనేజర్ వెంగల్ రెడ్డి, సీజీఎం మాలకొండయ్య, మెకానికల్ జనరల్ మెనేజర్ శ్రీనాథ్ రెడ్డి, రాజబాబా, సుబ్బారెడ్డి, గోవింద్, ఏలే ప్రవీణ్, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 27న 4 మద్యం దుకాణాల కేటాయింపు

జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్

మంచిర్యాల జిల్లా ,అక్టోబర్ 25(వుదయం ప్రతినిధి):
నూతన మద్యం పాలసీ విధానం 2025-27 లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని నస్పూర్ మండలం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల పి. వి. ఆర్. గార్డెన్స్ లో ఎ4 మద్యం దుకాణాలకు కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు/ అదికృత వ్యక్తులు సకాలంలో కార్యక్రమానికి హాజరు కావాలని తెలిపారు.

# బీసీలను అవమానిస్తున్న బిఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

## బిఆర్ఎస్ పై 15 బీసీ సంఘాల ఫైర్

హైదరాబాద్ : ఇంకోసారి బీసీలను రౌడీలు అంటే అగ్రకుల నాయకులకు బుద్ధి చెబుతాం అని బిఆర్ఎస్ పై 15 బీసీ సంఘాలు హెచ్చరించాయి తెలంగాణ రాష్ట్రంలో బీసీలను అవమానించడం టిఆర్ఎస్ పార్టీ అలవాటుగా చేసుకుందని ఇందుకు నాటి ప్రొఫెసర్ జయశంకర్ నుండి మొదలుకుంటే నేటి నవీన్ యాదవ్ వరకు టిఆర్ఎస్ పార్టీ అహంకారం ఆధిపత్యంతో అవమానిస్తున్నది బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ టీఆర్ఎస్ పార్టీపై ఫైర్ అయ్యారు నేడు హైదరాబాదులోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో 15 బీసీ సంఘాల నేతలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఉన్నత విద్యావంతుడు బిసి సామాజిక వర్గానికి చెందిన నవీన్ యాదవ్ ను బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్,ఆ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీ ఒక రౌడీ కి టికెట్ కేటాయించిందని వారు అనడాన్ని బీసీ సంఘాలుగా తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు రాజకీయ నిరుద్యోగి ఉన్న కేసీఆర్ కు తెలంగాణ భావజాల ఉద్యమాన్ని అందించిన ప్రొఫెసర్ జయశంకర్ తన సొంత ఇంటి నే టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి కేటాయించిన కొండ లక్ష్మణ్ బాపూజీ, కెసిఆర్ కు రాజకీయంగా అండదండలు అందించిన టైగర్ నరేంద్ర, దేశిని చిన్న మల్లయ్య నుండి ఈటల రాజేందర్ వరకు వారిని ఉపయోగించుకుని తర్వాత అవమానకరమైన రీతిలో వ్యవహరించిన పార్టీ టిఆర్ఎస్ అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు భూ కబ్జాలకు పాల్పడి సెటిల్మెంట్లకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచి అనేకమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల పై అక్రమ కేసులు బనాయించి అందరి జీవితాలతో ఆటలాడుకునీ ఇద్దరు భార్యలతో రోడ్డుకెక్కి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోని తన్నుకొని దౌర్జన్యానికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ వాళ్ల దృష్టిలో మంచోడు, పేద ప్రజలకు అండగా నిలబడి అందరి కష్టసుఖాల్లో ఒకరిగా జీవించి తమ వృత్తిని నమ్ముకుని నిజాయితీగా జీవించిన బీసీ బిడ్డలైన చిన్న శ్రీశైలం యాదవ్, ఆయన కుమారుడు నవీన్ యాదవులను మాత్రం టిఆర్ఎస్ నేత కేసిఆర్ రౌడీ షీట్ లుగా పేర్కొనడం తెలంగాణ రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీలను అవమానించడమేనని, బీసీల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ దొరతనంతో కెసిఆర్ వ్యవహరిస్తున్నారని శ్రీనివాస్ గౌడ్, మండిపడ్డారు బీసీలపై కేసీఆర్ కు చిత్త శుద్ధి ఉంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీసీలకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు తమకున్న బీసీ వ్యతిరేక భావనతో అనేక కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతూ బీసీలను బట్ట కాల్చి మీద వేసే కార్యక్రమం చేస్తూ బీసీలను రాజకీయంగా ఎదగనీయకుండా బీసీలు అసెంబ్లీలో అడుగుపెట్టకుండా కుట్ర చేస్తున్నారని బీసీలంతా ఏకమై వారి కుట్రలను ఎండగట్టి ఓటు అనే ఆయుధం ద్వారా టిఆర్ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో బుద్ధి చెప్పాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు దొంగే,దొంగ, దొంగ.. అని అరిచినట్టు అగ్రకులాలలో ఉన్న అసలైన రౌడీలు గుండాలు భూకబ్జాదారులు నేరస్తులు గురివింద గింజలగా బీసీలను రౌడీషీటర్లుగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు, బీసీలపై టిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు ఉపసంహరించుకోకపోతే బీసీలే ఏకమై బిఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో గోరి కట్టనున్నారని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ ఏ కులాల అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం బాగయ్య, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కేపీ మురళీకృష్ణ, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధీటి మల్లయ్య, విశ్వబ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షులు కవుల జగన్నాథం, గంగిరెద్దుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ, సమత యాదవ్, లచ్చయ్య గౌడ్, గూడూరు భాస్కర్ మేరు, నరసింహ చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.